LGTV
RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,213 | పేజీలు -12 | శుక్రవారం - 28 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## నేపాల్‌లో వరద విలయం.. 105 మంది భారతీయులు గల్లంతు

- టిబెన్ నుంచి వచ్చిన భారీ వరదలు నేపాల్‌లో పెను విలయాన్ని సృష్టించింది.
- భోటెకోషి నది ఉద్ధృతంగా ప్రవహించడంతో నువాకోట్, ధాదింగ్ జిల్లాల్లో భారీ నష్టం జరిగింది.ఇప్పటివరకు కనీసం 8 మృతదేహాలను గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు



టిబెన్ నుంచి వచ్చిన భారీ వరదలు నేపాల్‌లో పెను విలయాన్ని సృష్టించింది. భోటెకోషి నది ఉద్ధృతంగా ప్రవహించడంతో నువాకోట్, మిగతా 2లో

## భారత్ ధర్మశాల కాదు.. దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
- అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.



2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను మిగతా 2లో

## తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'



- తెలంగాణకు అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రూ.22 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

భారతదేశ యువశక్తికి సరైన క్రీడా సదుపాయాలను, అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పించి.. వారిలోని శక్తిసామర్థ్యాలకు పదునుపెట్టడంతో పాటుగా వారికి క్రీడా రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోంది. అందుకోసం గత 12 ఏళ్లుగా వివిధ కార్యక్రమాలతోపాటు పథకాలను తీసుకొచ్చింది. 'ఖేలో ఇండియా' కార్యక్రమం ద్వారా.. దేశంలోని యువ క్రీడాశక్తిని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా.. 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్', 'ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్', 'ఖేలో ఇండియా పారా గేమ్స్', 'ఖేలో ఇండియా వింటర్ గేమ్స్', మిగతా 2లో

## గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా

# చర్యలు తీసుకోండి

### ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

- సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు.
- బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.
- కోదాడ బస్సు ప్రమాద స్థలాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ పరిశీలించారు.
- బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 12 మంది గాయపడ్డారని తెలిపారు.



సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు. బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా 2లో

## గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరు



- గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.
- ఎల్ నినోపై అసెంబ్లీలో చర్చ పెడితే ఇంట్లో పడుకున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి అభూతకల్పనలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినోపై అసెంబ్లీలో చర్చ పెడితే ఇంట్లో పడుకున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి అభూతకల్పనలు మిగతా 2లో

## అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ పాలనలో 'అన్యమత ప్రదేశ్'గా మార్చారు



- వైసీపీ పాలనలో హిందూ ఆలయాలు, విగ్రహాలపై దాడులు జరిగాయన్న భానుప్రకాశ్ రెడ్డి
- సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు ఎవరు యత్నించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిక
- విజయసాయి ఆరోజే సనాతన ధర్మం గురించి మాట్లాడి ఉంటే బాగుండేదని వ్యాఖ్య

వైసీపీ అధినేత జగన్ పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో, ధాన్యంతో అలరారే 'అన్నపూర్ణ' వంటి ఆంధ్రప్రదేశ్‌ను మిగతా 2లో

## ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు

# అత్యధిక ప్రాధాన్యం

### జనవరి 1 నుంచి సంజీవని సేవలు: సీఎం చంద్రబాబు

- మదర్ థెరిసా నిస్వార్థ సేవలను మననం చేసుకుందాం
- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
- వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2027, జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.
- బుధవారం రాజధాని అమరావతిలో వైద్య ఆరోగ్య సేవలు, సంజీవని ప్రాజెక్ట్ సేవలపై ఆయన సమీక్షించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో అమలు చేసిన ప్రాజెక్ట్ ఫలితాలను ఆధారంగా చేసుకుని కార్యాచరణ రూపొందించాలని వారికి సీఎం సూచించారు



2027, జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. బుధవారం రాజధాని అమరావతిలో వైద్య ఆరోగ్య సేవలు, సంజీవని ప్రాజెక్ట్ సేవలపై మిగతా 2లో

## 'చంద్రబాబు సంపద సృష్టి అంటే ఇదేనా?'



- ఏపీలో మద్యం ఏరులై పారుతోందని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.
- ప్రీమియం లిక్కర్ బ్రాండ్‌లకు సైతం తలుపులు తెరిచి మరీ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని మండిపడ్డారు.

తిరుపతి: ఏపీలో మద్యం ఏరులై పారుతోందని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రీమియం లిక్కర్ బ్రాండ్‌లకు సైతం తలుపులు మిగతా 2లో

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు

### తీవ్రకరువులో కుంభకర్ణుడి మాదిరిగా చంద్రబాబు తీరు

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్
- 28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన
- చంద్రబాబు మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన



కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కరవు భయంకరమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ మిగతా 2లో

### యువత ఆశలు, లక్ష్యాలను తెలుసుకోవడం

## నాయకులకు అవసరం



- జెన్ జీ యువతతో సమావేశాలు.. కోటంరెడ్డిపై నారా లోకేశ్ ప్రశంసలు
- ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి
- యువతతో జరిగే ఇలాంటి కార్యక్రమాల కోసం తాను కూడా ఎదురు చూస్తున్నానన్న మంత్రి
- లోకేశ్ ఆలోచనల నుంచే తాను ప్రేరణ పొందానన్న కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'జెన్ జీ' యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం పట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం మిగతా 2లో

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

### ప్రభుత్వమే కబ్జాదారుగా మారింది: హరీశ్‌రావు ఆగ్రహం

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు



నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని కూకట్‌పల్లిలో మిగతా 2లో

## నేపాల్‌లో వరద విలయం.. 105 మంది భారతీయులు గల్లంతు

ధాదింగ్ జిల్లాలో భారీ నష్టం జరిగింది.ఇప్పటివరకు కనీసం 8 మృతదేహాలను గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. గల్లంతైన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది.నేపాల్ టూరిజం బోర్డు చెప్పిన వివరాల ప్రకారం.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 384 మది పర్యాటకులు గల్లంతైనట్లు సమాచారం. ఇందులో 291 మంది విదేశీయులు కాగా, 93 మంది నేపాల్ పౌరులు ఉన్నారు. గల్లంతైన విదేశీయుల్లో 105 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రసువా జిల్లాలో 26 మంది నేపాల్ పోలీస్ సిబ్బంది ఆచూకీ కూడా తెలియడం లేదని చెప్పారు. ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన ఏడుగురు సిబ్బంది కూగా గల్లంతైన వారిలో ఉన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 20 మందిని రక్షించారు. రెస్క్యూ కోసం 15 హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు. భారీ వరదల కారణంగా ఉత్తర నేపాల్ ప్రాంతం తీవ్రంగా దెబ్బతింది. ఆ ప్రాంతాల్లోని రోడ్లు, విద్యుత్ మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా జల విద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం రసువాగాడి, చిలిమే, త్రిశూలి 3ఏ, త్రిశూలి 3బీ హబ్ 220 కేవీ సబ్‌స్టేషన్, త్రిశూలి హైడ్రోపవర్ స్టేషన్, దేవీఘాట్ హైడ్రోపవర్ స్టేషన్ సహా కనీసం ఆరు ప్రధాన విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి.

## భారత్ ధర్మశాల కాదు.. దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు.ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15–20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు. అక్రమ వలసదారుల అంశంపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఈ దేశం ధర్మశాల కాదు. ఈ దేశంలో నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే ఉంటుంది' అని అన్నారు. అక్రమ చొరబాట్లు దేశ భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రతా వ్యవస్థలు అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. దేశంలోని భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని హోంమంత్రి తెలిపారు. గత ఏడాది నెలల్లో సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరిపిందని, నాలుగు స్తంభాల సరిహద్దు భద్రతా వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు. తక్షణ సమయంలో భారత్‌ను అక్రమ చొరబాట్ల నుంచి విముక్తి చేయడమే లక్ష్యమని అమిత్ షా పేర్కొన్నారు.

## తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'

'ఖేలో ఇండియా బీచ్ గేమ్స్', 'ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్', 'ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్' వంటి క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారులు తమలోని దాగి ఉన్న క్రీడా ప్రతిభను, తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను ఏర్పాటు చేసింది.ఇప్పటి వరకు జరిగిన 24 ఎడిషన్ల 'ఖేలో ఇండియా ' పోటీల్లో దేశం నలుమూలల నుంచి 60 వేల మందికిపైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరంపరలో భాగంగా.. ఈ ఏడాది జరగనున్న 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వేదికగా ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ ఎడిషన్‌లో మొత్తం 25 క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఆతిథ్య రాష్ట్రమైన తెలంగాణ.. ఒక స్థానిక క్రీడను ప్రతిపాదించవచ్చు. దీంతో పాటుగా మరో కొత్త క్రీడను కూడా ఈ ఈవెంట్లో ఆడించనున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 6వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని అంచనా. ఈ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' నిర్వహణకోసం.. కేంద్ర ప్రభుత్వం రూ.22 కోట్లను విడుదల చేసింది. ఈ క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్), నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్), స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఖేలో ఇండియా పథకం అడ్మినిస్ట్రేటివ్ కమిటీ, స్టీరింగ్ కమిటీల సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్నారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను తెలంగాణకు కేటాయించడం పట్ల.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ధన్యవాదాలు తెలియజేశారు. స్పోర్ట్స్ బడ్జెట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత.. స్పోర్ట్స్ బడ్జెట్ కేటాయింపులు పెరిగాయని, ఖేలో ఇండియా వంటి పథకాల ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.'ఖేలో ఇండియా' స్కీమ్ లో భాగంగా.. తెలంగాణలో కూడా దాదాపు రూ.30 కోట్లతో క్రీడా సదుపాయాల కల్పన జరిగిందని, అందులో రూ.11.5 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో సింథటిక్ ట్రాక్, సింథటిక్ టెన్నిస్ కోర్ట్, మహిళల కోసం ప్రత్యేక స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలను కల్పించారని, మరో రూ.18.5 కోట్లతో రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో క్రీడా సదుపాయాలను కల్పించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఖేలో ఇండియా స్కీమ్, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్), అసిస్టెన్స్ టు నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) స్కీమ్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలనిస్తున్నాయి. తెలంగాణకు చెందిన అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్.. టాప్స్ ప్రోగ్రామ్ సహాయంతో ఇవాళ భారతదేశ కీర్తిపతాకను రెపరెపలాడిస్తోంది. ఈ పథకం ద్వారా ఆమెకు అత్యాధునిక శిక్షణతోపాటుగా అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొని అనుభవం గడించేందుకు ప్రోత్సాహం లభించింది..

## గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరు

మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలన దుర్మార్గాలు.. అసెంబ్లీ వేదికగా బయటపడతాయనే సభకు రాకుండా ఇంటికి పరిమిత మవుతున్నారంటూ వైసీపీ అధినేతపై నిప్పులు చెరిగారు.తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మెప్పు కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ దోపిడీ, ధన దాహానికి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ పంపులు కాటాకు వేయాలని నాడు జగన్ మాట్లాడ లేదా? అని ప్రశ్నించారు. అదే పట్టిసీమ ప్రాజెక్టు ఎల్ నినో పరిస్థితుల్లో ఆదుకుంటోందని గుర్తు చేశారు.సీఎం చంద్రబాబు ముందు చూపు కారణంగా జలాశయాల్లో నీటిని నిల్వ చేయటం వల్ల క్లిష్ట పరిస్థితుల్ని సైతం ఎదుర్కోగలుగుతున్నామని చెప్పారు. జలవనరులపై జగన్ రెడ్డివి అవగాహన లేమి మాటలని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. రాయలసీమకు ద్రోహం చేసి ఇప్పుడు కపట ప్రేమ నటిస్తున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ రెడ్డి తీరును ఎండగట్టారు. తన రాజకీయ స్వార్థం కోసం 102 టెండర్లను రాయలసీమలో జగన్ రెడ్డి రద్దు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.జగన్ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం నిర్మాణ ఖర్చు పెరిగిందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని తట్టుకో లేకే జగన్ వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నాడని తెలిపారు.

## అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ పాలనలో 'అన్యమత ప్రదేశ్'గా మార్చారు

'అన్యమత ప్రదేశ్'గా మార్చివేశారంటూ జగన్‌పై దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలు, దేవతామూర్తుల విగ్రహాలపై దాడులు జరిగాయని, విగ్రహాల చేతులను సైతం ఖండించిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మాన్ని నాశనం చేయడానికి ఎవరు ప్రయత్నించినా రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. సనాతన ధర్మానికి ఎలాంటి హాని కలగకుండా కాపాడేందుకు బీజేపీ కంకణబద్ధమై ఉందన్నారు. విజయసాయిరెడ్డి ఆరోజే సనాతన ధర్మం గురించి మాట్లాడి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. వైసీపీలో ఉన్నప్పుడు కాకుండా, బయటకు వచ్చాక మాట్లాడితే దాని విలువ తగ్గుతుందని అన్నారు.అలాగే, కాకినాడలో చోటుచేసుకున్న సౌజన్య 'లవ్ జిహాద్' ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిందని... దేశంలో వేలాది మంది యువతులు ఈ నెట్‌వర్క్‌కు బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన సాదిక్ లాంటి వ్యక్తుల వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు వీలుగా 'టోల్ ఫ్రీ' నంబర్‌తో పాటు పోలీసు రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని... దీనిపై ఏపీ డీజీపీ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## 'చంద్రబాబు సంపద సృష్టి అంటే ఇదేనా?'

తెరిచి మరీ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు ఆదాయం పెంచుకునేందుకు ఈ ప్లాన్ చేశారన్నారు. చంద్రబాబు సంపద సృష్టి అంటే ఇదేనా? అని ప్రశ్నించారు భూమన. 'మద్యం సవరణలు చేస్తూ ఏపీ ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. 5వేలకు పైబడిన మద్యానికి అనుమతులు ఇస్తూ ప్రభుత్వం జీవో 535 తీసుకు వచ్చింది. ప్రీమియర్ లిక్కర్‌కు బార్లా తలుపు తెరిచింది. ప్రతి చోట మద్యం దుకాణాలు.. ఊరూ-వాడ తేడా లేకుండా బెల్ట్ షాపులు విక్రయాలు సాగిస్తున్నారు. పగలు రాత్రి అని తేడా లేకుండా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రజల రోగ్యం పూర్తిగా గాలికి వదిలి వేసింది. రాష్ట్రంలో 3లక్షలకు పైగా బెల్ట్ షాపులు విళయ తాండవం చేస్తున్నాయి. మద్యం తాగాలి.. తూగాలి అనే నినాదం తో వెళ్తోంది కూటమి ప్రభుత్వం. ఖరీదైన మద్యం అమ్మకాలు ద్వారా ఆదాయం పెంచుకోవాలని చూస్తోంది. రూ. 20 లక్షల కోట్లు పరిశ్రమలు వచ్చాయని ఉదరకొడుతున్నారు.. అది ఇదేనా.?' అని నిలదీశారు.

## గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోండి

కోదాడ మండలం ద్వారకుంట దగ్గర కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కోదాడ మండలం దోరకుంట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.కోదాడ బస్సు ప్రమాద స్థలాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడారు. బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 12 మంది గాయపడ్డారని తెలిపారు. క్షతగాత్రులను ఖమ్మం, విజయవాడ, కోదాడ ఆస్పత్రులకు తరలించామని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు.

### మంత్రుల సంతాపం

సూర్యాపేట బస్సు ప్రమాద ఘటనపై మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. మృతదేహాలకు త్వరగా పోస్టుమార్టం నిర్వహించాలని అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. పోస్టుమార్టం కోసం రెండు బృందాల ఏర్పాటు చేయాలని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు త్వరగా అప్పగించాలని సూచించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా ప్రమాదంపై దిగ్భ్రాంతి తెలిపారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి

సూర్యాపేట రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. కోదాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఊహించని ఈ ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయి శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

### ఘటనా స్థలంలో కలెక్టర్

కోదాడ మండలం ద్వారకుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య పరామర్శించారు.

### డ్రైవర్ మారిన మరుక్షణమే..

తాను డ్యూటీ మారిన తర్వాతనే ప్రమాదం జరిగిందని రెండో డ్రైవర్ మీడియాతో చెప్పారు. సూర్యాపేటలో తాను డ్రైవింగ్‌ను మరో డ్రైవర్‌కు అప్పగించి, పడుకున్నానని వెల్లడించారు. తర్వాత కొద్దిసేపటికే ప్రమాదం సంభవించిందని తెలిపారు. బస్సులో 42 మంది ఉన్నారని చెప్పారు.వెనుక సీటులో కూర్చోవడం వల్ల ప్రమాదం నుంచి కొద్దిలో ప్రాణాలతో బయటపడ్డానని ఓ ప్రయాణికుడు తెలిపారు. రాఖీ పండుగ కోసం చెల్లెలు దగ్గరికి వెళు తుండగా ప్రమాదం బారిన పడ్డానని చెప్పారు. ఇనుప రాడ్ తన ముఖం వరకు వచ్చి ఆగడంతో బతికిపోయానని వెల్లడించారు. బస్సు సూర్యాపేటలో ఆగి.. మళ్లీ స్టార్ట్ అయిన 15 నిమిషాల్లోనే ఈ యాక్సిడెంట్ జరిగిందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అలాగే మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుండగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కాగా ఈ ఘోర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం

ఆయన సమీక్షించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో అమలు చేసిన ప్రాజెక్ట్ ఫలితాలను ఆధారంగా చేసుకుని కార్యాచరణ రూపొందించాలని వారికి సీఎం సూచించారు .ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండ్యన్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. పేదలు, అనాథల సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మానవతావాది, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మథర్ థెరిసా జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. ప్రేమారాహిత్యంతో బాధపడుతున్న వారిని మదర్ థెరిసా అక్కున్న చేర్చుకున్నారని తెలిపారు. ఆమె నిస్వార్థ సేవలను స్మరించుకుందాం అంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు తెలియజేశారు.'సాటిమనిషిలోని బాధను తొలగించడమే దైవత్వం. పేదరికం, ప్రేమరాహి త్యంతో బాధపడుతున్న నిస్సహాయులను అక్కున చేర్చుకుని ప్రేమను పంచి, సపర్యలు చేశారు మదర్ థెరిసా. ఈరోజు ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా విశ్వవ్యాప్తమైన ఆమె నిస్వార్థ సేవలను, దివ్య చరితను మననం చేసుకుందాం' అంటూ ఎక్స్‌లో ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు.మదర్ థెరిసా జయంతి సందర్భంగా విశాఖలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నివాళులర్పించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. పేదలు, అనాథలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రేమ, కరుణతో సేవలందించిన మదర్ థెరిసా జీవితం మానవతా విలువలకు ప్రతీక అని తెలిపారు. సేవే పరమావధిగా, మానవత్వమే మార్గంగా ఆమె అందించిన సేవలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకమన్నారు. మదర్ థెరిసా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని పేదలు, నిరుపేదలకు అండగా నిలవాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

### డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు.

### వ్యాధుల నియంత్రణకు దోహదం

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు

తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 52 శాతం వర్షపాతం మాత్రమే నమోదైందని, మొత్తం 688 మండలాలకు గానూ 625 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో తక్కువ వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ... పంటలకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆర్భాటం చేసిందని, వారి మాటలను నమ్మి ఎకరాకు రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు వర్షాలు లేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే, నీటి విడుదల విషయంలో చంద్రబాబు ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కరవుతో అల్లాడుతున్న రైతులకు అందించాల్సింది పోయి... తెలంగాణతో పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసమే వినియోగించడం దారుణమన్నారు. అవకాశమున్నా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేయడానికి చంద్రబాబుకు మనసు ఒప్పలేదని విమర్శించారు. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో రాయలసీమకు నీరు ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు.మిలాద్-ఉన్-నబీ. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..'ప్రేమతో మనసులు గెలవాలనీ.. కరుణతో కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనీ.. క్షమ, సహనం, సోదరభావాలతో శాంతియుత సమాజాన్ని నిర్మించాలనీ.. మహ్మద్ ప్రవక్త మానవాళికి అందించిన సందేశం సదా అనుసరణీయం. మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు' అని పోస్టు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ సవాల్ విసిరితే ఇప్పటిదాకా చంద్రబాబు ప్రభుత్వం నుంచి సమాధానమే రాలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంటున్నారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై బుధవారం ఆయన తాడేపల్లిలో మీడియా ద్వారా మాట్లాడారు. "రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది. మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రాయలసీమతో పాటు కోస్తాలోనూ తీవ్ర కరువు నెలకొంది. అంత తీవ్ర పరిస్థితులు ఉన్నా చంద్రబాబు స్పందించడం లేదు. పైగా కుంభకర్ణుడిలా నిద్ర నటిస్తున్నారు. జూన్ నుంచి ఇప్పటిదాకా 52 శాతం వర్షపాతం నమోదైంది. మొత్తం 688 మండలాల్లో 625 మండలాల్లో లోటు వర్షపాతం ఉంది. అయినా రైతులను ఆదుకునే చర్యలేవీ చేపట్టలేదు..ఎల్‌నినో ఎఫెక్ట్ ఉంది అని తెలుసు. జూన్‌లో తక్కువ వర్షాలు పడ్డాయని తెలుసు. జులైలోనూ అదే పరిస్థితి. అయినా పంటలకు నీళ్లు ఇస్తామని ఫోజులు ఇచ్చారు. వీళ్లు నీళ్లు ఇస్తారనే నమ్మకంతో రైతులు పెట్టుబడులు పెట్టారు. ఫలితంగా.. ఎకరాకు 15 వేలు నష్టపోయారు. కరువు డేంజర్ బెల్స్ మోగుతున్న చంద్రబాబు కనీసం స్పందించడం లేదు అని వైఎస్ జగన్ అన్నారు.ఒకవైపు వర్షాలు లేక సంక్షోభం వస్తే మరోవైపు నీటిని విడుదల విషయంలో చంద్రబాబు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారురాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ... జాబితా నుంచి భూములను తొలగించడానికి 30 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ 22ఏ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ బ్రోకర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని, ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పూర్తిగా తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా (22ఏ)లోకి చేర్చి, ప్రభుత్వమే పెద్ద కబ్జాదారులా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. కూకట్‌పల్లిలో 22ఏ బాధితుల సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పాలన సాగిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం భూముల కేంద్రంగానే వ్యవహారాలు నడుపుతోందని మండిపడ్డారు.కేసీఆర్ సీఎం కాగానే తాగునీరు, నగర ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారని, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా వరి సాగులో పంజాబ్‌ను దాటి తెలంగాణను అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. ఆయన ప్రతి నిర్ణయం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే తీసుకున్నారని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ విలువైన భూమి కనిపించినా అమ్మకానికి పెడుతోందని తీవ్రంగా ఆరోపించారు. ఇప్పటికే రెండున్నరేళ్లలో రూ.30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను విక్రయించారని, భవిష్యత్ అవసరాలకు కూడా భూములు మిగల్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు సామాన్యుల భూములను 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజల నుంచి భూములను గుంజుకుని తమ అనుచరులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బు ల్లాపూర్‌లో అకారణంగా 22-ఏ నిషేధిత జాబితాలోచేర్చిన భూములను వెంటనే తొలగించాలని మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన 22-ఎ బాధితుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు, రుణాలు అందక వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, బాధ్యుడైన మంత్రిని బర్తరఫ్ చేయాలని కోరారు. సెప్టెంబర్ 7 లోగా సమస్య పరిష్కారం కాకపోతే లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

## యువత ఆశలు, లక్ష్యాలను తెలుసుకోవడం నాయకులకు అవసరం

వ్యక్తం చేశారు. తర్వాతి తరం ఆలోచనలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన చొరవ అని ఆయన కొనియాడారు.ప్రస్తుత యువత ఆశలు, లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, వారి నూతన ఆలోచనలను తెలుసుకోవడం నాయకులకు ఎంతో అవసరమని లోకేశ్ అన్నారు. యువత ఆకాంక్షలను సరిగ్గా అర్థం చేసుకుని, వారికి ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించడానికి ప్రజాప్రతినిధులు వారితో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. యువతతో జరిగే ఇటువంటి ఆసక్తికరమైన, లోతైన భావాల మార్పిడి కార్యక్రమాల కోసం తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు.మరోవైపు, లోకేశ్ అభినందనలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ... నారా లోకేశ్ దార్శనికత, ఆలోచనల నుంచి ప్రేరణ పొందే తాము ఈ 'జెన్ జీ' సమావేశాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవతరం యువత ఆలోచనలు, వారి ఆకాంక్షలు, ప్రభుత్వంపై వారి అంచనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోదాడ దగ్గర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి అభివృద్ధి సాధించాలని లోకేష్ ఆకాంక్షించారు. గతంలో ఎస్.ఎం. కృష్ణ, చంద్రబాబు మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీ బెంగళూరు, హైదరాబాద్ నగరాల ఎదుగుదలకు దోహదపడిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే దక్షిణ భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలో నంబర్-1గా నిలబెట్టవచ్చన్నారు.బళ్ళారిలో తెలుగు ప్రజలు సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడం అభినందనీయమని లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ పేరుతో 'ఎన్టీఆర్ సర్కిల్' ఏర్పాటు కోసం చేసిన కృషి ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. బళ్ళారిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలన్న తెలుగు ప్రజల సంకల్పానికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, బళ్ళారిలోని తెలుగు ప్రజలు రాష్ట్రానికి తిరిగి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన చెప్పారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .ఆగస్టు 29న ఇంద్ర పార్క్ హైదరాబాదులో రాజకీయ ఖైదీల వెంటనే విడుదల చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు అడ్వకేట్ దర్శనం నరసింహ వెల్లడించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శనం నరసింహ మాట్లాడుతూ రాజకీయ ఖైదీలవిడుదల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుంది.ఆ ధర్నాకు అశేష ప్రజానీకం విచ్చేసి విజయవంతం చేయాలని, రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక తరపున కోరుతున్నాము అన్నారు. అక్రమంగా మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్నారని బూటకపు కేసులు పెట్టబడి తెలంగాణలో 50 మందిని, అందులో 45 మందిని మావోయిస్టుల పేరుమీద విచారణ పేరుతో ఖైదీలుగా వివిధ జైల్లో నిర్బంధించడం జరిగింది అన్నారు . బూటకపు కేసులు బనాయించి సంవత్సరాల తరబడి ఏమి తెలియనటువంటి ఆదివాసీలను కనీసం షూరిటీ కూడా దొరక నటువంటి వాళ్లని బెయిల్ అంటే ఏందో తెలియని వాళ్ళని తీసుకెళ్లి జైల్లో నిర్బంధించడం జరిగింది అన్నారు .పార్లమెంట్ సాక్షిగా హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు పార్టీ మొత్తం లేకుండా పోయిందని అందరిని కూడా తొలగించడం జరిగింది అని చాలామంది లొంగిపోవడం కొంతమందిని చంపించడం ఈ విధంగా ఇవాళ మావోయిస్టు పార్టీ లేదని చెప్పేసి ప్రకటించారు. అయినప్పటికీ వాళ్ల పేరు మీద అక్రమ కేసులు బనాయించి జైల్లో మగ్గుతున్న వారిని వెంటనే విడుదల చేయాలని,మావోయిస్టు పార్టీ లేనప్పుడు మావోయిస్టు పార్టీ పేరు మీద కేసులు ఉండటం అనేది ఇది సమంజసం కాదని వాళ్ళని వెంటనే విడుదల చేసి వాళ్ళు స్వేచ్ఛగా జీవించే రకంగా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది . తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా జైల్లలో మగ్గుతున్న 50మంది రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.అదేవిధంగా జన సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి , బహుజన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పర్వతాలు , రామయ్య , ఏడుకొండలు దాడి భాస్కర్ రెడ్డి, నరసింహ ఎడవెల్లి,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా బాధ్యులు ఇందూర్ సాగర్,డి టి ఎఫ్ జిల్లా నాయకులు ఏడుకొండలు,సమూహ నాయకులు మోత్కూరు శ్రీనివాస్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు . తపస్ గురువందన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్గొండ పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే గురువందన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ ప్రభుత్వం ఉపాధ్యాయ గౌరవాన్ని పెంచేలా చూడాలని దరఖాస్తుల ద్వారా ఉపాధ్యాయుల సన్మానించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. నాణ్యమైన విద్య ద్వారానే వికసిద్భారత్ కు పునాది అవుతుందని తరగతి గదిలలో జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుడు కీలక భూమిక పోషిస్తారని వారు అన్నారు.ప్రధాన వక్తగా



విచ్చేసిన భాస్కర్ యోగి మాట్లాడుతూ విలువలు బోధించాలి రామాయణ మహాభారతాలలో ఉన్నటువంటి అవునొచ్చని విద్యార్థులకు తెలియజేశారు చిన్నచిన్న కథల రూపంలో అవగాహన కల్పించాలని కోరారు.సమాజంలో నైతిక విలువల పతనం అయితే సమాజం విలువ తగ్గుతుంది.పాఠశాలలోనే సంస్కారాల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు.సమాజంలో ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు పోటీపడే పేద విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత కోచింగ్ మరియు మెటీరియల్ అందజేయడం జరుగుతుందని,సమాజంలో అణగారిన వర్గాల పిల్లల చదువు కోసం ఇతోధిక సాయం చేయటానికి సిద్ధంగా ఉన్నానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హామీ ఇచ్చారు...తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తూ గురువు ఔనత్యాన్ని పెంచాలి. జిల్లా స్థాయి ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు పర్వతం సంధ్యారాణి, ఇరుగు శ్రీరాములు, కట్టెబోయిన శ్రీనివాస్, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, కంచనపల్లి విజయ్ కుమార్, వివిధ మండలాల మండల విద్యాధికారులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రి

## ఈనెల 31న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవం...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంచిర్యాల మెడికల్ కళాశాల గోడౌన్ ప్రాంగణంలో నిర్మించిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఈనెల 31న ప్రారంభించనున్నారు.ఈ కిచెన్‌కు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది.ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా జగిత్యాల,మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాల్లోని విద్యార్థులకు నాణ్యమైన,పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించనున్నారు.ఈ కిచెన్ ద్వారా 17మండలాల్లోని 691 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42వేల 450మంది విద్యార్థులకు,13జూనియర్ కళాశాలలో చదువుతున్న 6వేల 654మంది విద్యార్థులకు ప్రతిరోజు బ్రేక్‌ఫాస్ట్ అందించనున్నారు.కిచెన్ పరిధిలోని17 మండలాల్లో జగిత్యాల జిల్లాలో వెల్గటూరు,ఎండపల్లి,మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట,దండేపల్లి,కాసిపేట,నెన్నెల్,హాజీపూర్,నస్పూర్,భీమారం,పెద్దపల్లి జిల్లాలో రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం లలో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజు పరిశుభ్రమైన వాతావరణంలో,నాణ్యతా ప్రమాణాలను పాటిస్తు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించనున్నారు.విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలకు వెళ్లకుండా,ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా విద్యను అభ్యసించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

## చెట్లే మానవాళికి జీవనాధారం... రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, ఆగస్టు- 27: లోకల్ గైడ్:మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు చెట్లే ప్రధాన జీవనాధారమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ఎల్నినో పరిస్థితికి వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కారణమన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే మనం ఇచ్చే నిజమైన కానుక అని తెలిపారు.నాటిన ప్రతి మొక్కను చెట్టుగా మారే వరకు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు దత్తత తీసుకున్నట్లు సంరక్షించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పచ్చదనం పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహశీల్దార్ విల్సన్, ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసంపై నీలినీడలు! ప్రకటించి రెండేళ్లవుతున్నా అందని రాయితీ రుణాలు

ప్రచార ఆర్భాటమే తప్పా.. అమలులో శూన్యం

" ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్ష దాటిన దరఖాస్తుల సంఖ్య

సబ్సిడీ ఆశ చూపి చేతులెత్తేసిన సర్కార్

స్పష్టత లేక కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న యువత

ప్రచార ఆర్భాటమే తప్పా.. అమలులో శూన్యం







ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ ఆగస్టు 27నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలుపై నీలినీడలు కమ్ము కున్నాయి. పథకం ద్వారా లబ్ది పొందేందుకు దరఖాస్తులు స్వీకరించి రెండేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో యువత ఆందోళన వ్యక్తం చేస్తోంది. 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాయితీ రుణాలు మంజూరు చేస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసిన ప్రభుత్వం బి తర్వాత పథకాన్ని పూర్తిగా పక్కనబెట్టేసి నిరుద్యోగులకు తీవ్ర నిరాశ మిగిల్చింది.

### లక్షకు పైగా దరఖాస్తులు...

యువ వికాసం పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.4లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించ డంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు రాజీవ్ యువ వికాసం చెందిన నిరుద్యోగులు పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకు, న్నారు. ఒక్క అనిఫాబాద్ జిల్లాలోనే 30వేలకు పైగా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా దరఖాస్తులు. వచ్చాయి. మెజారిటీ నిరుద్యోగులు రూ.3లక్షల నుంచి రూ. 4లక్షల యూనిట్లకే ప్రాధాన్యం ఇచ్చారు. సిబిల్ స్కోర్, బ్యాంక్ రుణాలు పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ దేవడుతున్న తరుణంలోనే పథకానికి ప్రభుత్వం బ్రేక్ వేసింది.

### సబ్సిడీ యూనిట్ల వివరాలు...

ప్రభుత్వం కేటాయించిన ఐదు రకాల యూనిట్ల వివరాల ప్రకారం... రూ. 50వేల యూనిట్ కు 100శాతం సబ్సిడీ ప్రకటించి రెండే ట్రేఘుడుగా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్ష దాటిన దరఖాస్తుల సంఖ్య రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు సబ్సిడీ ఆశ చూపి చేతులెత్తేసిన సర్కార్ స్పష్టత లేక కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న యువతఇవ్వాలని నిర్ణయించారు. రూ.లక్ష యూనిట్లో రూ.90వేల సబ్సిడీ, రూ. 10వేల బ్యాంక్ రుణ రూ.2లక్షల యూనిట్ రూ.1.60 లక్షల సబ్సిడీ. రూ.40వేల బ్యాంక్ రుణం రూ. 3లక్షల యూనిట్లో రూ.2.10లక్షల సబ్సిడీ, రూ.90వేల బ్యాంక్ రుణం. రూ. 4లక్షల యూనిట్ రూ.2.80లక్షల సబ్సిడీ, రూ.1.20 లక్షల బ్యాంక్ రుణం ఇవ్వాల్సి ఉంది.సందిగ్ధంలో అధికారులు. ఆవేదనలో యువతపథకం ఆగిపోవడంపై అధికారుల వద్ద కూడా ఎలాంటి సమాధానం లేకపోవడంతో దరఖాస్తుదారులు గందరగో ళానికి గురవుతున్నారు ఉపాధి పొందుదామనుకున్న యువతకు సర్కార్ నిర్లక్ష్యం అశలపై నీళ్లు చల్లింది. ఇపు టికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు విడుదల వేసి సబ్సిడీ రుణాలు అందించాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్లో కల్లోలం! ఆదిలాబాద్ కాంగ్రెస్లో ముదిరిన వర్గపోరు..

" రచ్చకెక్కిన నాయకుల విభేదాలు

డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ వర్సెస్ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఆధిపత్య పోరుతో జిల్లా నాయకత్వం సతమతం

" క్యాడర్ లో అయోమయం

" ఇప్పటికే పలువురు కీలక నేతలకు గాంధీ భవన్ నుంచి షోకాజ్ నోటీసులు!

" అధిష్టానం జోక్యంపైనే భవిష్యత్తు ఆధారమంటున్న పార్టీ శ్రేణులు





ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 27 ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు పరాకాష్టకు చేరింది. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. పార్టీ వేదికగా జరిగిన గొడ వలపై అధిష్టానం సీరియస్ అయి పలువురికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు అగ్రనేతల విభేదాల వల్ల క్షేత్రస్థాయి క్యాడర్ తీవ్ర గందరగో ళానికి గురవుతోంది. ప్రజా సమస్యలను వదిలేసి అంతర్గత కుమ్ములాటలతో కాలయాపన చేయడంపై విమర్శలు వస్తున్నాయి. గాంధీ భవన్ పెద్దలు జోక్యం చేసుకుని ఈ వివాదానికి ఎప్పుడు ముగింపు పలుకుతారోనని క్యాడర్ ఎదురుచూస్తోంది.లిఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలోఅంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. రాష్ట్రంలో అది కారంలో ఉన్న పార్టీగా ప్రజాసమస్యలపై దృష్టి సారించాల్సిన సమయంలో నేతల మధ్య ఆధిపత్య పోరు రచ్చకెక్కడం కలకలం రేపుతోంది. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మధ్య కొంతకాలంగా సాగుతున్న అంతర్గత యుద్ధం ఇప్పుడు బహిరంగ వివాదాలకు దారితీసింది. పార్టీ కార్యక్రమాలు, నియామకాలు, నిర్ణయాల్లో ఎవరి ప్రాబల్యం ఉండాలనే దానిపై నెలకొన్న విభేదాలు చివరకు పోకాజ్ నోటీసుల వరకు వెళ్లడంతో జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

### నేతల మధ్య ఆధిపత్య పోరు...

డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పార్టీ జిల్లా వ్యవహా రాల్లో తన మార్కు చూపేందుకు ప్రయత్నిస్తుండగా, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా కంది శ్రీనివాస్ రెడ్డి స్వతంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇద్దరి మధ్య సమన్వయం లోపించడమే కాకుండా, ఒకరి కార్యక్రమాలకు మరొకరు దూరంగా ఉండడం, అంతర్గత సమావేశాల్లో తీవ్ర నాగ్వాదాలు చోటుచేసుకోవడం వర్గపోరుకు బలం చేకూరుస్తోంది.వ్యక్తం చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన పలువురు నేతలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్. కమిటీ (టీపీసీసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. షోకాజ్ నోటీసులకు నేతలు ఇచ్చే సమాధానం, అధిష్టానం తీసుకోబోయే తదుపరి చర్యలపై జిల్లా రాజకీయం ఉత్కంఠగా మారింది.క్యాడర్లో తీవ్ర గందరగోళం... ప్రధాన నాయకుల మధ్య విభేదాల ప్రభావం క్షేత్రస్థాయి కార్యకర్తలపై పడుతోంది. ఏ నాయకు డితో వెళ్లే ఏ ముద్ర పడుతుందోనని ద్వితీయ శ్రేణి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధికా రంలో ఉండి కూడా ప్రజా సమస్యలను పక్కనపెట్టి నిత్యం కుమ్ములాటలతో కాలక్షేపం చేయడం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని సీనియర్ నేతలు హెచ్చరిస్తు న్నారు.

# మంత్రి హామీకి.. ఏడాది!పంట పరిహారం జాడేది ..?

భారీ వరదలకు

పెనగంగ, ప్రాణహిత తీరంలో భారీగా పంట విపత్తు

ఎకరానికి రూ. పదివేల కోసం ఎదురుచూపు

జీవో జారీ చేసినా రైతుకు అందని వరద నష్టం

ప్రకృతి వైపరీత్యాలు .. భారీ వర్షాలు.. వరద తాకిడికి



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గత ఏడాది వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులు పరిహారం కోసం పడిగాపులు కాస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు పెన్గాంగ, ప్రాణహిత బ్యాక్ వాటర్ ప్రభావంగా నీట మునిగి సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో రైతులు పంట నష్టపోవాల్సి వచ్చింది. వరద విపత్తుకు కకావికలమైన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వంముందుకు వచ్చి క్షేత్రస్థాయిలో పంట నష్టం సర్వే నిర్వహించింది. గ్రామాల వారిగా దెబ్బతిన్న పంటలతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 36, 500మంది రైతులు పంట పంట నష్టపరిహారం.

ఉమ్మడి ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 271) ప్రకృతి వైపరిత్యాలు.. భారీ వర్షా లు... వరదతాకిడికి ఉమ్మడి జిల్లావ్యా ప్తంగా గత ఏడాది వేలాది ఎకరాల్లో పం టనష్టపోయిన రైతులు పరిహారం కోసం పడిగాపులు కాస్తున్నారు. ఖరీఫ్ సీజన్ లో గత ఆగస్టు మాసంలో కురిసిన భారీవ ర్షాలు పెన్ గంగ ప్రాణహిత బ్యాక్వాటర్ ప్రభావంగా నీట మునిగి సుమారు ఎని మిది వేల ఎకరాల్లో రైతులు పంట నష్ట పోవాల్సి వచ్చింది. వరద విపత్తుకు కకా వికలమైన రైతులను ఆదుకునేందుకు ప్ర భుత్వంముందుకు వచ్చి క్షేత్రస్థాయిలో పంట నష్టం సర్వే నిర్వహించింది. గ్రా మాల వారిగా దెబ్బతిన్న పంటలతో ఉ మ్మడి జిల్లావ్యాప్తంగా 36,500మంది రై తులు పంట నష్టపోయారు. అయితే వర దతాకిడి ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర పర్యాటకశాఖామాత్యులు, ఇంచార్జిమం త్రి జూపల్లి కృష్ణారావు అధికార యం త్రాంగాన్ని వెంటబెట్టుకుని పంటనష్టపో " యిన రైతులందరికి సర్వే ప్రకారం ఎక రాకు పదివేల రూపాయలు అందిస్తామ ని భరోసా కల్పించారు. అంతేగాక సిఎం రేవంత్ రెడ్డి సైతం రైతులకు జరిగిన పెను విపత్తుకు విచారం వ్యక్తం చేస్తూనే రైతు లందరికి నెలరోజుల్లో పంట పరిహారం అందిస్తామని ప్రకటించి ఇందుకు సం బందించిన జీవో కూడా జారీ చేశారు. అ యితే సరిగ్గా సిఎం రేవంత్ మంత్రి జూపెల్లి ఇచ్చిన హామి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకుపంటనష్టపరిహారం డబ్బులు రైతులకు చేతికందక కళ్లల్లో వత్తు లుపెట్టుకుని ఎదురుచూస్తూనే ఉన్నారు. కౌలు రైతులు కూడ పంట పెట్టుబడి సా యం అందించి ఆదుకోవాలని నష్టపో యిన పంట వివరాలకు పరిహారం ఇవ్వా లని అధికారులకు వేడుకున్నారు. తీరా పరిహారం రాకపోగా తీరా ఇటీవల కురి సిన భారీ వర్షాలకు పెనంగ ప్రాణహిత తీరంలో సుమారు 7500ల ఎకరాల్లో పంటలు నీట మునిగి వరదవిపత్తుకు గు రిచేశాయి. వీటిపై ఇప్పటివరకు క్షేత్రస్థా యిలో సర్వేనిర్వహించకపోవడంతో రెండోసారి వరద పంటనష్టం వస్తుందనే నమ్మకం లేక రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే జరిపి పరిహారం లెక్కలు తేల్చిన డబ్బులు చేతికందకపోవడంపై ఇటీవల ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులను సమీకరించి సెక్రటియేట్ వద్ద ఆందోళనలు చేపట్టారు. వ్యవసాయశా ఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావునుక లిసి పరిహారం డబ్బుల గురించి నిలదీశా రు. అయినప్పటికి ప్రభుత్వం నుండిన రైన స్పందన రాకపోవడంతో రైతులు రాజకీయాలకు అతీతంగా పోరుబాటకు సిద్ధమవుతున్నారు. మంత్రి ఇచ్చిన హా మి ఏడాది గడుస్తున్నందున ఇప్పటికైన ఎకరాకు పదివేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఆదిలాబాద్ జిల్లాలోని 17,580 ఎకరాల్లో పంటనష్టం

ఆదిలాబాద్ జిల్లాలోని 15 మండలాల్లో గత ఏడాది భారీ వర్షాలకు మొత్తం 17. 590 ఎకరాల పంటలు నష్టపోగా వీరిలో పత్తి పంట అత్యధికంగా 13,899 ఎక రాల్లో నష్టపోవాల్సి వచ్చింది. 10,377 మందిపత్తిరైతులు నిండా మునిగిపంట పెట్టుబడి సాయం అందక చేసిన ఖర్చు లు తీర్చలేక నష్టపోవాల్సి వచ్చింది. ఈజి ల్లాలోని ముగ్గురు రైతులు బతుకుపై ఆశ లు వదిలి భారంగా ఆత్మహత్యలకు పా ల్పడ్డారు. ఈజిల్లాలో పత్తి పంట భారీగా నష్టం వాటిల్లగా 295 ఎకరాల్లో మొక్క జొన్న పంటను, 233 మంది రైతులున ష్టపోవాల్సి వచ్చింది. 2944 ఎకరాల్లో సోయాబిన్ పంటను 1800ల మంది రై తులు నష్టపోగా 228 మంది రైతులు సా గు చేసిన 309 ఎకరాల్లో కంది పంట దె బ్బతిన్నట్లు క్షేత్రస్థాయి సర్వేలో వ్యవ సాయాధికారులు లెక్కలు తేల్చారు. ఉ మ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 39 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగితే 39.5 కో ట్లు మంజూరు చేసిన ప్రభుత్వం ఎకరాకు పదివేల చొప్పున పరిహారం అందిస్తు న్నట్లు జీవోకూడ జారీ చేసి ఏడాది కాలం గడుస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో రైతు లకు పరిహారం కింద 17.59 కోట్లుకూడ మంజూరు చేశారు. ఇంతవరకు పరి హారం డబ్బులు చేతికి రాకపోవడంతోఇ టీవల జిల్లా కలెక్టర్ను ఉన్నతాధికారుఉద్భతం చేస్తాం..ఇటీవల జిల్లా కలెక్టర్ను, ఉన్నతాధికారులను కలిసి రైతులు తమ గోడు వెళ్లబోసు కున్నారు. ప్రభుత్వం మంజూరులు చేసిన నిధులు ట్రెజరీ ఖాతాల్లో ఫ్రీజింగ్ అ య్యాయని చెపుతుండగా వీటిని క్షేత్రస్థా యిలో పంపిణీచేయకపోవడంపై రైతు ల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## అర్హులందరికీ రేషన్ కార్డులు.. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ ఆగస్టు 27ఉట్నూర్: ఉట్నూరు ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం లక్కారం గ్రామంలో నిర్వహించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గుడిసెలు లేని గ్రామాలను చూడాలనేది ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని తెలిపారు. ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ప్రతి అర్హుడికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత నాదే అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు స్పష్టం చేశారు. లక్కారం గ్రామంలో ఇప్పటికే చాలా వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ లక్కారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తెలిపారు.

## భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల సవరణ గ్రామసభ

### అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి.. పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్



లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 27: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ రెండో దశ కార్యక్రమంలో భాగంగా భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, అవసరమైన ధ్రువపత్రాల సమర్పణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గత నెలలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో గ్రామంలోని ఓటర్ల వివరాలను పరిశీలించిన అనంతరం మిగిలిన ఓట్లతో ప్రాథమిక ఓటర్ల జాబితా ప్రచురితమైనట్లు తెలిపారు. జాబితాలో ఏదైనా తప్పులు ఉన్నా, అర్హత ఉన్నప్పటికీ ఓటు నమోదు కాకపోయినా, గతంలో మరో ప్రాంతంలో ఓటు ఉండి ప్రస్తుతం భాగ్యనగర్ తండాలో ఓటు నమోదు చేసుకోవాలనుకున్నా సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రతి అర్హుడి బాధ్యత అని, యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అనిల్ కుమార్ సూచించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి పరిశీలన నోటీసులు అందుకున్న వారు, నోటీసులో పేర్కొన్న తేదీల్లో తప్పనిసరిగా హాజరై సంబంధిత అధికారులు కోరిన అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి సహాయకులు, నాయకులు సహకరించాలని కోరారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, తప్పులు లేకుండా తుది జాబితా రూపొందించేందుకు ప్రజలు తమ వివరాలను మరోసారి పరిశీలించుకోవాలని సమావేశంలో సూచించారు. ఈ ప్రత్యేక గ్రామసభలో ఉప సర్పంచ్ గుగులోత్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, కిషన్, బూత్ స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి మజిలీలోనూ తోడుగా.. దాసు పాడె మోసిన అజ్మీర వీరన్న

### దాసుకు ఘన నివాళులు.. అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు



లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 27: మండల పరిధిలోని తవిసి బోడు గ్రామానికి చెందిన గ్రామ సీనియర్ నాయకుడు బర్మావత్ దాసు (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దాసు మృతదేహానికి మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడెను మోశారు. దాసు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతదేహానికి సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, మాజీ సర్పంచ్‌లు భూక్యా రమణ, మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ బానోత్ దల్‌సింగ్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అజ్మీర శివ నాయక్, కోటి నాయక్, బాబు తదితరులు నివాళులర్పించారు. అంతిమయాత్రలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## గదేపాడులో ఓటర్ల జాబితాపై గ్రామసభ

### సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల సవరణపై అవగాహన



లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 27 : సింగరేణి మండలం గదేపాడు గ్రామపంచాయతీలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా పరిశీలన, పేర్ల అనుసంధానం, అర్హులైన ఓటర్ల నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణలో భాగంగా ఓటర్ల వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. పేర్ల అనుసంధానంలో సమస్యలు ఉన్న వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని, సంబంధిత అధికారులు నోటీసులు అందించిన వారు తమ తల్లి లేదా తండ్రికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని కోరారు. తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఓటర్ల నమోదు అధికారి శ్రీనివాసరావు ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపిస్తూ వివరాలను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఓటరు కార్యాలయానికి వచ్చి ముసాయిదా జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు సక్రమంగా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులైన వారు కొత్త ఓటు నమోదు దరఖాస్తు ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ఆధార్ కార్డు, పదో తరగతి ధ్రువపత్రం, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు గుర్తింపు కార్డు ప్రతితో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హత కలిగిన యువతీ యువకులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ కోరారు. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్ల నమోదు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ కోలా మోహన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 27బోరజ్ మండలం గీమ్మ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోలా మోహన్‌ను మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కోలా మోహన్ ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు మాజీ మంత్రి జోగు రామన్న దృష్టికి తీసుకురావడంతో ఆయన గీమ్మ గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కోలా మోహన్‌ను ఆప్యాయంగా పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలను పాటిస్తూ మెరుగైన వైద్యం తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటివద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జోగు రామన్న సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో భోజన్న, సుభాష్, భగవాన్ దాస్, తెల్లు, బాబుల్, రమేష్, రామయ్య, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం బి జె వై ఎం నాయకుల అరెస్ట్



నారాయణపేట ఆగస్టు 27:బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఫీజుల బకాయి బిజెపి లాడాయి కార్యచరణలో భాగంగా బీజేవైఎం ఆధ్వ ర్యంలో గురువారం నారాయణపేట లోని సత్యనారాయణ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేవైఎం పట్టణ అధ్య క్షుడు మణిశంకర్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లో నిర్లక్ష్య ధోరణి వ్యవహరి స్తుందని అన్నారు. విద్యా ర్థులకు 2021 నుండి ఇప్ప టివరకు నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల ఆగ్రహం వల్ల గద్దె దిగడం జరిగిందని నేడు కాంగ్రెస్ కూడా అదే ధోరణి వ్యవహరిస్తే విద్యా ర్థులు వారిని కూడా గద్దె దించుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా నిర్లక్ష్య ధోరణి వీడి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ , రియంబర్స్మెంట్స్ విడుదల చేసి చిత్తశుద్ధి నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేవైఎం ఆధ్వ ర్యంలో ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి వారికి రావలసిన బకాయి లను విడుదల చేయించే కార్యచరణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి చేతన్, మనీ మోడీ, అంజి, అన్వేష్, బాలకృష్ణ, అశోక్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11.కె.వి. మిషన్ భగీరథ ఫీడర్ ను పరిశీలించిన విద్యుత్ అధికారులు



**నారాయణపేట ఆగస్టు 27:** నారాయణపేట మండలం శ్యాసన్ పల్లి మార్గం లో ఉన్న మిషన్ భగీరథ ఫీడర్ లైన్ ను గురువారం స్థానిక ఎస్.ఈ. నవీన్ కుమార్ , ఆపరేషన్ డిఈ రాజు నాయక్ లు పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన పుడు వేరొక ఉప విద్యుత్ కేంద్రం నుండి జిల్లా కేంద్రాని కి అదనపు విద్యుత్ సర ఫరా లైన్ ఏర్పాటు చేసేం దుకు అధికారులు ఈ ప్రత్యేక లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. స్థానిక సివిల్- 1 ఫీడర్ కు కలిపేం దుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నారా యణపేట మండలం పేరపళ్ళ ఉప విద్యుత్ కేంద్రాన్ని ఎస్.ఈ. నవీన్ కుమార్ సందర్శించారు. సబ్ స్టేషన్ యార్డు ఆవరణలో పేరిగిన గడ్డిని తోలగించాలని ఆపరేటర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజు నాయక్, గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి, ఎల్.ఐ. రవీంద్ర చారీ, దేవణ్ణ, ఎల్.ఎమ్. గోవింద్ రాజు, ఆర్టీజన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత...

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డివిద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లుఅర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్ రూ.30 లక్షలతో గోపాలపురం పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఆగస్టు -27: లోకల్ గైడ్:విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ పరిధి గోపాలపురంగ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్



దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రూ. 30 లక్షలతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం తాత్కాలిక షెడ్డు నిర్మించేందుకు టీచర్ సుమారు రూ. 40 వేల సొంత డబ్బును వెచ్చించడం అభినందనీయమని అన్నారు. పిల్లల సంక్షేమం కోసం తన సొంత డబ్బును ఖర్చు చేసి తాత్కాలిక వసతి ఏర్పాటు చేసిన టీచర్ ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా విద్య, వైద్య రంగాలను అత్యంత ప్రాధాన్యతా రంగాలుగా భావించి పనిచేస్తోందని మంత్రి అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించామని, స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి)లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక ఏటిసి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆయా కేంద్రాల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాలతో కూడిన కోర్సుల్లో శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటిసి లను దూరదృష్టితో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో వైద్య రంగానికి కూడా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కొత్త ఆసుపత్రుల నిర్మాణంతో పాటు ఆసుపత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి అన్నారు. గత రెండున్నరేళ్లలో మహిళా సంఘాలకు రూ. 63 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని తెలిపారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్నా మని, కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నా మని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలో ఇళ్లను మంజూరు చేశామని, ప్రస్తుతం రెండో దశ ఇళ్లను అందిస్తున్నామని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని స్పష్టం చేశారు. కొత్త పింఛన్ల మంజూరు కోసం ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం పాఠశాల భవనం అత్యంత దెబ్బతిన్న స్థితిలో ఉందని, మరమ్మతులు చేపట్టే అవకాశం లేకపోవడంతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో ఈ పాఠశాలను చేర్చలేదని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు రూ. 30 లక్షలతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, ప్రస్తుతం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థుల కోసం టీచర్ సుమారు రూ. 30 వేల సొంత నిధులతో తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేశారని కలెక్టర్ తెలిపారు. టీచర్ సేవాభావాన్ని మంత్రి అభినందించారని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహశీల్దార్ విల్సన్, ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమర్రి రెంరెడ్డి



## ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన పిలుపు

జే ఏ సి ఆందోళనకు మద్దతు



నారాయణపేట ఆగస్టు 27:నారాయణపేటలో గురువారం ఉద్యోగ జే ఏ సి నిరసన కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగులు చాలా కాలంగా ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్క రించాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ జి ఓ 25ను సవరించాలనీ,జి ఓ 190ను అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. న్యాయమైన హక్కులకు సంబంధిం చినవేనని, ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గవినోళ్ల శ్రీనివాస్ కోరారుఉద్యోగుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటా నికి తెలంగాణ రక్షణ సేన పార్టీ అండగా నిలుస్తుందని ఉద్యోగుల ఉద్యమంలో కలిసి ముందుకు సాగుతా మని ఆయన స్పష్టం చేశారుఈ సమావేశం లో టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె బందనరసింహులుమరియు ఇతర నాయకులు నర్సాపురం చిన్నలాలప్ప విట్లపురం నరసప్ప ఉల్లి గుందం మహేష్ సోషల్ ఆక్టివిటీస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్



నారాయణపేట ఆగస్టు 27:అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించా రు. ఈ పవిత్రమైన రాఖీ బంధం ద్వారా విద్యార్థు లలో సోదరభావం, ప్రేమ, బాధ్యత వంటి సద్గుణాలు పెంపొందుతాయనీ వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ కార్య కర్తలు, బజరంగ్దళ్ సభ్య లు పాల్గొన్నారు

## కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో...

అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ అవగాహన సదస్సు..




వాజేడు,లొకల్ గైడ్ ప్రతినిధి :- వాజేడు మండలం మురుమూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రగలపల్లి గ్రామంలో అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పైన అవగాహన సదస్సు ను బుదవారం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారెస్టు శాఖ గొంది నారాయణ , ఎఫ్. ఈ ఓ మాట్లాడుతూ అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలు గ్రామీణ, గిరిజన సమాజాల జీవన విధానంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయని అన్నారు. తరతరాలుగా ప్రజలు అడవిలో లభించే వివిధ ఆకులు, కాయలు, పండ్లు, వేర్లు, గింజలు మరియు ఇతర సహజ వనరులను ఆహారంగా ఉపయోగిస్తూ వస్తున్నారు. అదేవిధంగా, స్థానికంగా లభించే ఔషధ మొక్కల ఉపయోగం, వాటి గుర్తింపు, సేకరణ మరియు సంప్రదాయ వినియోగంపై విలువైన జ్ఞానం సమాజంలో ఉందని అన్నారు. ఈ అధ్యయనం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక ప్రజల్లో ఉన్న అడవి ఆహారాలు మరియు ఔషధ మూలికలకు సంబంధించిన సాంప్రదాయ జ్ఞానాన్ని సేకరించి, పద్ధతిగా నమోదు చేయడం, మరియు ఈ జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు, జీవవైవిధ్య పరిరక్షణ మరియు స్థానిక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహదపడటం ఈ డాక్యుమెంటేషన్ యొక్క ముఖ్య లక్ష్యంఅనితెలిపారు. ఈ కార్యక్రమానికి. మురుమూరు గ్రామపంచాయతీ.సర్పంచ్ మడకం సుభద్ర,ఉప సర్పంచ్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి. కామేష్, యానిమేటర్స్, పి స్వరూప, సిహెచ్ రమాదేవి, సిహెచ్ భాస్కరు, దీపిక,ప్రసాదు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గట్టు మండలంలో గుప్త నిధుల కలకలం!..

అర్ధరాత్రి క్షుద్ర పూజలు.. గుట్టపై తవ్వకాలు..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 27జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో గుప్త నిధుల కోసం అర్ధరాత్రి వేళ తవ్వకాలు చేపట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉన్నత పాఠశాల వెనుక ఉన్న గుట్టపై గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించి, గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.కాగా, గడిచిన మూడు నెలల్లోనే గ్రామంలోని వేర్వేరు ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో రహస్యంగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వరుస ఘటనలపై అధికారులు స్పందించి, తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గుప్త నిధుల పేరుతో జరుగుతున్న తవ్వకాల వెనుక ఎవరున్నారు? అధికారుల నిఘా ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.గట్టులో గుప్త నిధుల కలకలం!అర్ధరాత్రి క్షుద్ర పూజలు.. గుట్టపై తవ్వకాలు!మూడు నెలల్లో మూడు చోట్ల తవ్వకాలు?గుప్త నిధుల తవ్వకాలు.. అధికారులు ఏం చేస్తున్నారు?

## వ్యక్తి పై దాడి ఘటనలో నిందితులపై కేసు నమోదు

రాములు అనే వ్యక్తి పై దాడిలో నాలుగు పళ్ళు విరిగిన ఘటన..



లోకల్ గైడ్ న్యూస్ 27 కొందుర్గ్..రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చెరుకుపల్లి గ్రామంలో గడచిన వారం రోజుల క్రితం వ్యవసాయ. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల కోసం డబ్బుల వసూలు విషయంలో చిన్న గొడవ కాస్త పెద్దదిగా మారింది ఈ గొడవలో బైరంపల్లి రాములు 58 సంవత్సరాలు అను వ్యక్తిపై విషయంలో గొడవ జరిగింది కార్తిక్ ఏ వంశీ (22) వ్యక్తి నోటిపై రాయితో కొట్టడంతో రాములు నోటిలోని నాలుగు పళ్ళు విరిగి తీవ్ర రక్త స్రావం కావటంతో బాధితుని ఆసుపత్రికి లో చేర్చి నిందితుని పై చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నేడు షాద్ నగర్ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచామని కొందుర్గ్ ఎస్ హెచ్ ఓ ,బి.ఎస్.ఎస్. వర ప్రసాద్ మీడియాకు తెలిపారు..

## స్నేహానికి ప్రతిరూపం రాయపాటి రవి మృతి బాధాకరం : సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు




కారేపల్లి , ఆగస్టు 27 ( లోకల్ గైడ్ ) : అందరితో ఆప్యాయంగా, కలివిడిగా మెలిగే స్నేహానికి ప్రతిరూపం రాయపాటి రవి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. గాంధీనగర్ గ్రామంలో గురువారం నిర్వహించిన రాయపాటి రవి (55) దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాయపాటి రవి మృదుస్వభావి, స్నేహశీలిగా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరితో మంచి సంబంధాలు కొనసాగించేవారని తెలిపారు. ఆరేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవి, అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా రవికి వైద్యం అందించేందుకు ఎంతో కృషి చేశారని, అయినప్పటికీ ఆయనను కాపాడుకోలేకపోవడం కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందన్నారు. రాయపాటి రవి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ విషాద సమయంలో వారు ధైర్యంగా ఉండాలని నాగేశ్వరరావు ఆకాంక్షించారు. మృతుడు రవికి తల్లి పద్మ, భార్య అనంతలక్ష్మి, కుమారుడు సాయి ఉన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, మన్నేపల్లి పద్మ, న్యాయవాది ఎస్. వెంకటనర్సయ్య, శ్రీనిధి జగన్, గ్రామ పెద్దలు కర్నాటి ఆనందరావు, కేసగాని రామ్మూర్తి, కాపా చంద్రశేఖర్, పెనక సత్యం, కళ్యాణపు శ్రీనివాసరావు, కాప ప్రభాకర్, కర్నాటి సీతారాములు, భాస్కర్, సింగు వెంకటేశ్వర్లు, పోలూరి రామారావు, గడిపర్తి వీరభద్రం, అడప పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, నామ బుచ్చయ్య, భూక్య రంగారావు, చావా శ్రీనివాసరావు తదితర బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దు పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం టీజీ జే ఏ సి జిల్లా చైర్మన్ నరసింహారెడ్డి



నారాయణపేట ఆగస్టు 27:దీర్ఘకాలంలో అపరిష్కృ తంగా ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగుల సహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరీక్షించొద్దని నారాయణపేట జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ హితవు పలికారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు పెండింగ్ డిఏల విడుదల నూతన ఉద్యోగు ల ఆరోగ్య పథకం పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నానిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైన జేఏసీ చైర్మన్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కరోనా అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచు కొని రెండున్నర సంవత్సరాలు వేచి చూశారని, ప్రభుత్వం నెలలోపు పిఆర్సి ని అమలు చేస్తామని ఉద్యోగ జేఏసీకి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిందన్నారు. మూడు నెలల నుండి ఉద్యోగులు తమ జీవితంలో నుండి ఆరోగ్య పథకానికి కావలసిన చెందాను చెల్లిస్తున్నప్పటికీ ఉద్యోగ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం లేద న్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగులు రాష్ట్ర అసెంబ్లీని సైతం ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగుల పట్ల బాధ్యతాయుతంగా ప్రభుత్వం వ్యవహరించి సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్క రించి ఉద్యోగుల ఆందోళన నివారించాలని కోరారు. జేఏసీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు దామోదర్ ,వై జనార్దన్ రెడ్డి, శివరాములు, దేవేంద్రప్ప హైమావతి వెంకటస్వామి సూర్యచంద్ర, యశ్వంత్ లు మాట్లాడు తూ 30 సంవత్సరాలు దాకా అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉద్యోగం వచ్చిన తర్వాత మరో 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందిస్తే వృద్ధాప్యంలో సామాజిక భద్రత ను ఇవ్వని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీవన ప్రమాణాలను పెంచడానికి వారి పనితనాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఆర్థిక యాతన లేని విధానాలను అమలు చేయడానికి బదులు సమయానికి రావాల్సిన కరువు భత్యం పీఆర్సీ నీ అమలుచేయకుండా ఇబ్బందులకు గుడి చేస్తుం దన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ లేక విద్యారంగంలో ఉపాధ్యాయులు పదోన్నతులు పొందలేక పోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యాశాఖలోని ఉద్యోగు లకు కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా వ్యవస్థలో భాగమే నని సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత పడాలని అందుకు తగిన విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సెప్టెంబర్ 30 లోపు సమస్యలు పరిష్కరించ కపోతే చలో అసెంబ్లీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించా రు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక గారికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీకో కన్వీనర్లు రెడ్డప్ప, బాలాజీ, మల్లికార్జున్, హుస్సేనప్ప, వెంకటప్ప, గజలప్ప, బాలరాజ్ ,శంకర్, మాణిక్యప్ప, రమేష్, రాజేందర్ రెడ్డి, లక్ష్మి కాంత్, మోహన్ రావు, ఏ సత్యనారాయణ రెడ్డి, రఘువీర్, హనుమాన్ శేఖర్ లతోపాటు పెద్ద మొత్తంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో అయోమయంలో ఓటర్లు. కౌన్సిలర్ కాకర్ల



నారాయణపేట, ఆగస్టు 27 :అధికారుల నిర్లక్ష్యంతో ఓటర్లు అయోమయంలో పడ్డారని మూడవ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణ మ్మ ఆరోపించారు. గురు వారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సార్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఆయా వార్డుల్లో అన్ని ప్రజలను కలిసి ఓటరు జాబితాను తయారు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ వారికి తోచిన విధంగా తయారు చేశారని ఆరోపించారు. మూడవ వార్డులోని ప్రజలను ఓటర్లుగా నమోదు చేయడం తో పాటు కొంతమందిని వార్డులో ఉన్నవారికి వేరే వార్డులో నమోదు చేసి ఆ వాటిలో ఉన్న వారిని మూడో వార్డులో నమోదు కావడం ఈ అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అని అన్నారు. అంతేకా కుండా 137 బూతులో ఉన్న ఓటర్ల కలర్ ఫోటోల ను కూడా జాబితాలో వేయకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. 137 బూతులో ఉన్న ఓటర్లను 127 అలాగే135 బూతు జాబితాలో అధికారులు నమోదు చేశారని ఆమె అన్నారు. 127, 135బూతులోని ఓటర్లను137 బూతులో నమోదు చేయాలని ఆమె అధికారులకు కోరారు. ఓటర్లను కూడా అదే బూతులు కలర్ ఫోటోలతో సహా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని ఆమె అధికారులకు కోరారు. ప్రభుత్వ అధికారులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటర్ల నమోదు జాబితాను తప్పుల తడకగా తయారు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. 38 మందిని 137 బూతులో నమోదు చేయాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చినా కూడా అధికారులు 137 లో నమోదు చేయకపోవ డం ఎంతవరకు సమంజ సం అని అన్నారు అధికా రులు మాత్రం 135 లో ఉన్న ఓటర్లను వేరే బూతు లలో నమోదు చేయడం సరైనది కాదని ఆమె అన్నారు . ఓటర్ల కలర్ ఫోటోలు కూడా నమోదు చేయకపోవడంతో పాటు అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించ డం ఎంతవరకు సమంజ సం అని ఆమె ప్రశ్నించారు. అధికారులకు వార్డులోని ప్రజలు సహకరించినా కూడా ఓటర్ జాబితా తయారు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తూ జాబితాను తయారు చేయడం ఇది ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.

## ఓటర్ జాబితా లో సవరణ ఉంటే బిఎల్ ఓ లను సంప్రదించాలి తహసీల్దార్ అబ్దుల్ రహమాన్.



నారాయణపేట ఆగస్టు 27:సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) పై మండల కేంద్రం లోని రైతు వేదిక లో తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ అవగా హన సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా బి యల్ ఓ లు, వార్డు ప్రజల కు సర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ విధానం, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై తహసీల్దార్ సమగ్రంగా వివరించారు. ప్రజలు తమ ఓటరు వివరా లను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్ర మం లో ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అరవింద్, జి పి ఓ రాము, బియల్ ఓ లు శోభారాణి, అశ్విని, సురేష్, తదితరు లు పాల్గొన్నారు,

## వారియర్స్ డిఫెన్స్ అకాడ మీలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

రాఖీలు కట్టుకున్న హిందూ ముస్లిం విద్యార్థులు



నారాయణపేట ఆగస్టు 27:వారియర్స్ డిఫెన్స్ అకాడమీ, నారాయణ పేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ లయన్ గీత రవికుమార్ గౌడ్ ,లయన్ శాంత ఆంజనేయులు ఆర్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, అనురాగాల ను చాటుకుంటూ రక్షాబం ధన్ వేడుకలనుఆనందంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడు తూ అన్నాచెల్లెళ్ల అనుబం ధం ఎంతో అద్భుతమై నదన్నారు, జీవితాంతం తోడుగా నిలిచే పవిత్రమైన రక్తసంబంధం అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ప్రత్యే కంగా "హిందూ--ముస్లిం భాయ్ భాయ్" అనే సోద రభావాన్ని చాటుతూ ముస్లిం విద్యార్థినీలు హిందూ విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని పెంపొందించారు. కులమత భేదాలకు అతీతంగా అంద రూ కలిసి రక్షాబంధన్ వేడుకలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఇన్చా ర్జ్ ,కోచ్ లయన్ ఎస్. చక్రవర్తి, లెక్చరర్ శ్రీనివాస్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణికి పునర్జన్మనిచ్చిన వరంగల్ మెడికవర్ వైద్యులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు27(లోకల్ గైడ్ న్యూస్)లివరంగల్, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 32 ఏళ్ల మహిళకు మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్యులు సకాలంలో చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. రప్చర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ (గర్భాశయం వెలుపల ఏర్పడిన గర్భం పగిలిపోవడం) కారణంగా తీవ్ర అంతర్గత రక్తస్రావానికి గురైన రోగిని అత్యవసర శస్త్రచికిత్స ద్వారా కాపాడడమే కాకుండా, శస్త్రచికిత్స అనంతరం గుండె ఆగిపోయిన పరిస్థితిలోనూ తిరిగి ప్రాణం పోసి విజయవంతంగా కోలుకునేలా చేశారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలతో బాధపడుతున్న 32 ఏళ్ల మహిళ మెడికవర్ హాస్పిటల్లో చేరారు. ప్రారంభంలో లక్షణాలను పరిశీలించిన కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా. శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించారు. రోగి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆమెను క్రిటికల్ కేర్ విభాగానికి తరలించారు. డా. దీపక్, క్రిటికల్ కేర్ బృందం అవసరమైన పరీక్షలు, వైద్య మూల్యాంకనాలు నిర్వహించగా సమస్య గైనకాలజీకి సంబంధించినదిగా గుర్తించారు. తదుపరి పరీక్షల్లో రోగికి రప్చర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీతో పాటు భారీ హీమోపెరిటోనియం (కడుపులో రక్తం పేరుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. సుమారు 3.5 లీటర్ల రక్తం అంతర్గతంగా పేరుకుపోవడంతో ఆమె పరిస్థితి అత్యంత విషమంగా మారింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా. అమిత ఆధ్వర్యంలో అత్యవసరంగా లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించి పగిలిపోయిన ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని తొలగించారు. శస్త్రచికిత్స సమయంలో రోగికి భారీ స్థాయిలో రక్త మార్పిడి అవసరమై, మొత్తం 8 యూనిట్ల రక్త భాగాలను అందించారు. శస్త్రచికిత్స పూర్తయిన అనంతరం, ఇంకా ఆపరేషన్ థియేటర్లోనే ఉన్న సమయంలో రోగికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ (గుండె ఆగిపోవడం) సంభవించింది. వెంటనే డా. వాసు, ఆయన బృందం అత్యవసరంగా సీపీఆర్ (జూ=) పునరుజ్జీవన చికిత్సలు ప్రారంభించి, రోగిని విజయవంతంగా తిరిగి ప్రాణాలతో నిలబెట్టారు. ఆ తర్వాత రోగిని ఒక రోజు పాటు వెంటిలేటర్ సపోర్ట్పై ఉంచి అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించారు. అనంతరం ఆమె పూర్తిగా కోలుకుని ఎటువంటి ఇతర సమస్యలు లేకుండా ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. ఈ కేసు క్లిష్ట వైద్య పరిస్థితుల్లో సకాలంలో నిర్ధారణ, మల్టీడిసిప్లినరీ వైద్య బృందాల సమన్వయం అత్యవసర చికిత్స ఎంత కీలకమో మరోసారి నిరూపించింది. ఈ విజయవంతమైన చికిత్సలో కార్డియాలజీ, క్రిటికల్ కేర్, గైనకాలజీ, అనస్థీషియా ఆపరేషన్ థియేటర్ బృందాల సమిష్టి కృషి కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ నమ్రత, డీఎంఎస్ డా. అనిత మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


## 15వ వార్డులో ఎస్ఐఆర్ 2వ దశ ప్రక్రియ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరణ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణలో భాగంగా విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలలో తప్పులు ఉన్నవారు,పేర్లు గల్లంతైన వారు,మ్యాపింగ్ కాని ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత సూచించారు.గురువారం వార్డు సభలో వార్డు అధికారులు అశోక్,రాజేందర్,బిఎల్ఓ లు ముత్యాలు,పద్మతో కలిసి జాబితాను పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతు ఓటర్ల జాబితాపై ఏవైనా ఫిర్యాదులు అభ్యంతరాలు ఉంటే సంబంధిత దరఖాస్తులు సమర్పించాలని,అదేవిధంగా ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులు,బిఎల్ఓల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఇకముందు కూడా జాబితాలో ఓటు లేని వారికి నోటీసులు అందుకున్న వారికి అవగాహన కల్పించి ఓటర్లు తమ విలువైన ఓటు హక్కును కాపాడుకునేందుకు ఏ విధంగా వ్యవహరించాలో తగినంత ప్రచారం నిర్వహించాలని బిఎల్ఓ లను కోరారు.వార్డులో అర్హులైన ఓటర్లను గుర్తించి వారి ఓట్లు డిలీట్ కాకుండా పూర్తిగా పరిశీలించాలని అంతేకాకుండా ఓటర్ల అర్హులైన ఓటర్ల పూర్తి వివరాలు సేకరించి లిస్టులో నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.నోటీసులు తీసుకున్న ఓటర్లు ఎన్నికల కమిషన్ నుండి జారీ అయిన ఉత్తర్వుల మేరకు నోటీసులతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు అందజేసినట్లయితే తమ విలువైన ఓటు హక్కు పోకుండా ఉంటుందని తెలిపారు.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### -బీజేపీ, బీజేవైఎం డిమాండ్..

### నిరసనలో పోలీసులకు, బీజేవైఎం నాయకులకు మధ్య ఉద్రిక్తత



పెద్దపల్లి , ఆగస్టు 27:(లోకల్ గైడ్ )విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు, పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి సూచనలతో బీజేవైఎం నాయకుడు రామగిరి అఖిల్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్‌కుమార్, బీజేవైఎం నాయకుడు రామగిరి అఖిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా, నిరసనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేవైఎం నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీజేవైఎం నాయకుల మధ్య కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ నాయకులు తమ నిరసనను కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజం మహంత కృష్ణ, రెండ్ల వేణు, ఉషణ అన్వేష్, భూషణవేణ వేణు, గుడ్ల సతీష్, మధుకరణ్, మంతెన కృష్ణ, కాసనగొట్టు విజయ్, శివసాయి, వీరేశ్ గౌడ్, మహేష్, గణేష్, స్నేహిత్, పోగుల రాజుతో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ టాలెంట్ పరీక్ష ద్వారా 2.5 కోట్ల స్కాలర్షిప్ లు...

ఆంతే 2026 లాంఛనంగా ప్రారంభం.




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, జాతీయస్థాయిలో ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆకాష్ విద్యాసంస్థలు నిర్వహించే నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష 'అంతే 2026' కు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ వైస్ ప్రెసిడెంట్ (అడ్మిషన్స్) అరబింద్, స్టేట్ హెడ్ అమిత్ , బ్రాంచ్ హెడ్ రాజేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం హనుమకొండ లో గల ఆకాష్ విద్యా సంస్థల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ కోర్సులలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల రూపాయల స్కాలర్షిప్ లను ఈ ఆంతే పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు కూడా అందిస్తామని తెలిపారు. ఈ పరీక్షలు అక్టోబర్ 27 నుంచి నవంబర్ ఒకటో తేదీ వరకు ఆన్లైన్లోనూ అదేవిధంగా ఆఫ్లైన్లో ఆకాష్ కేంద్రాలలో మరియు వివిధ ఆకాష్ నిర్వహించే కేంద్రాలలో అక్టోబర్11,25 నవంబర్1తేదీలలో ఈ పరీక్షలు ఉంటాయని తెలిపారు.విద్యార్థులు 9 నుంచి12వ తరగతి చదివే వారు ఎవరైనా ఆన్ లైన్లో తమ వెబ్ సైటు లో నమోదు చేసుకొని పోటీ పరీక్షలకు హాజరయి స్కాలర్షిప్ సాధించాలని పేర్కొన్నారు. అంతే 2026ను గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పోటీ పరీక్ష ఇప్పటివరకు కోటి మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు పేర్కొన్నారు. వేలాదిమంది ఉచితంగా శిక్షణ పొంది జాతీయ స్థాయిలో మొదటి పది ర్యాంకులలో తమ స్థానాలుపదిలపరుచుకున్నారని తెలిపారు. వరంగల్ ప్రాంతంలో కూడా నీట్, జేఈఈ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ అకాడమిక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.**

## అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

# కలెక్టర్ భవేష్ మిశ్రా హితవు

# ఓటర్లకు నోటీసులు అందజేస్తున్న విధానం పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 27 : అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ జరగని వారికి, పేరు, వయసు వంటి అంశాలలో వ్యత్యాసం కలిగి ఉన్న ఓటర్లకు హియరింగ్ కు రావాలని కోరుతూ బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ నగరంలోని 19వ డివిజన్ పరిధిలో గల కంటేశ్వర్ లో సిబ్బంది ఇంటింటికి తిరిగి నోటీసులు అందిస్తున్న విధానాన్ని నిశితంగా పరిశీలన జరిపారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బీ.ఎల్.ఓ, సూపర్వైజర్లు అందుబాటులో ఉన్నారా లేదా అన్నది గమనించారు. వారు విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు ఎంతమందికి నోటీసులు అందించారు, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సి ఉన్నది, పోలింగ్ కేంద్రం పరిధిలో మ్యాపింగ్ జరగని ఓటర్లు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ అవసరం ఉన్న ఓటర్ల ఇంటింటి స్వయంగా వెళ్లి నోటీసులు అందించాలని, సూచించిన సమయానికి ఒకవేళ వారు రాలేకపోతే మరోమారు నోటీసు ఇవ్వాలని సూచించారు. నోటీసు అందించే సమయంలోనే ఎవరైనా ఓటర్లు ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని స్వీకరించవచ్చని అన్నారు. నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బీ.ఎల్.ఓ సూపరింటెండెంట్ మురళి, బీ.ఎల్.ఓ లావణ్య తదితరులు ఉన్నారు.



## వనపర్తి లో 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం .

----- టౌన్ హాల్ పనుల పరిశీలించిన

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 27:వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రి కుంటలో ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 13వ వరకు నిర్వహించనున్న 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు.శ్రీ కృష్ణ యాగచక్రం ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనములతో నిర్వహించనున్న ఈ మహాయాగానికి సంబంధించి జరుగుతున్న పనులను ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి అవసరమైన సహాయ సహకారాలు తన వంతుగా అందిస్తానని ఎమ్మెల్యే నిర్వాహకులకు చెప్పారు. మహాయాగ నిర్వహణకు సంబంధించి ఏవైనా సహాయ సహకారాలు అవసరమైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు.





**---- టౌన్ హాల్ పనుల పరిశీలన ....**

**వనపర్తి పట్టణం పాత మార్కెట్ యార్డ్ (గంజి)లో నిర్మిస్తున్న టౌన్ హాల్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే**

పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు కోట్ల 75 లక్షలు విడుదల చేయించి టౌన్ హాల్ పూర్తి చేసేందుకు పనులు వేగవంతంగా నడుస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు టౌన్ హాల్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్ తెలిపారు .

**--- డాక్టర్ చల్మారెడ్డి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...**

వైద్య వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు అందించిన సేవలతో డాక్టర్ చల్మారెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. డాక్టర్ చల్మారెడ్డి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆయన ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మృతి వనపర్తి ప్రాంత ప్రజలకు, వైద్య రంగానికి తీరని లోటన్నారు. ఆయన డాక్టర్ ఎంతో సేవా భావం కలిగిన వ్యక్తి అని, వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా ప్రజాసేవకు ఒక మార్గంగా భావించేవారని ఆయన గుర్తు చేసేశారు. విద్యార్థులు ఎవరైనా వైద్య సేవల కోసం తనను ఆశ్రయించినప్పుడు, వారి ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించేవారని ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో అనుబంధం ఉన్నప్పటికీ, వైద్య సేవలు అందించే విషయంలో ఆయన ఎప్పుడూ కుల, మత, వర్గ భేదాలను చూడలేదని, ప్రతి ఒక్కరినీ సమానంగా భావించి వైద్యం అందించడం ఆయనకే చెల్లిందన్నారు. డాక్టర్ మరణంతో వనపర్తి ప్రాంతం ఒక మంచి వైద్యుడిని, సేవా తత్పరుడైన వ్యక్తిని కోల్పోయిందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ విభూది మహేశ్వరి, పట్టణ అధ్యక్షులు కదిరే రాముడు, కౌన్సిలర్లు, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బ్రహ్మం చారి, బి కృష్ణ, చుక్క రాజు, పాల రవి, చీర్ల ఆంజనేయులు, జనార్ధన్ పెబ్బేరు మండల అధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 1) విశ్వశాంతి మహాయాగ మహోత్సవ పనుల పరిశీలన. 2) డాక్టర్ చల్మారెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే. 3) టౌన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.

# మాదక ద్రవ్యాల నియంత్రణకై అధికారులు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 49కేసులు నమోదు అయ్యాయని,ఇందులో103మందిని గుర్తించినట్లు తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30మందిని డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.విద్యా సంస్థలలో విద్యార్థులతో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసామని,వారి ద్వారా ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు,మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్,డ్రాయింగ్ పోటీలను నిర్వహించాలని తెలిపారు.విద్యాసంస్థలకు100మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం,పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించామని,ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మెడికల్,ఐటిఐ,ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని,బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని,సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్,రవాణా,జాతీయ రహదారులు,రోడ్లు భవనాలు,ఆర్.టి.సి.,విద్యుత్,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు,రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త,ఆటంకాలను వెంటనే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల,నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్,లైటింగ్,జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన,ఓవర్ లోడెడ్ వాహనాలు,పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో ఇప్పటి వరకు 95లైసెన్సులు రద్దు చేసామని,ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని,గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు,హెచ్చరిక బోర్డులు,జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఓవర్ లోడింగ్,మితిమీరిన వేగం,డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్లపై సంచరించే పశు వులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని,నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని,త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు.రహదారి ప్రమాదాలు,మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,మంచిర్యాల,బెల్లంపల్లి,జైపూర్ ల ఎసిపిలు ఆర్ ప్రకాష్ కిరణ్ కుమార్ వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమర్రి రాంరెడ్డి



# జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 27 : సోదర భావానికి ప్రతీక అయిన రక్షా బంధన్ (రాఖీ పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తు చేశారు."రాఖీ" కుటుంబ బంధాలను బలోపేతం చేసే వారధి అని అన్నారు. మహిళలకు భద్రత, గౌరవం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని, కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, ప్రేమానురాగాలను చాటే ఈ పర్వదినం మన సంస్కృతి, ఔన్నత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సోదరభావంతో, ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సాంప్రదాయాల గొప్పదనాన్ని యావత్ ప్రపంచానికి చాటుతుందన్నారు. రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింతగా పెంపొందించాలని వారు ఆకాంక్షించారు.



# తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 27: నిజామాబాదు జిల్లా కమ్మర్‌పల్లి మండలం కేసీ తండా గ్రామపంచాయతీ, వాసన్‌గట్టు తండాలో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఆయా తండాలలో జగదాంబ మాయి, సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తీజ్ పండుగ గిరిజన బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన పండుగ అని అన్నారు.గిరిజన సమాజం ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను తరతరాలకు కొనసాగిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు.బంజారా సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అకాక్షించారు.ఈ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలను ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లావుడియా రవి కుటుంబానికి రైతు కమిషన్ సభ్యుల పరామర్శ

అకాల మరణం బాధాకరం.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



కామేపల్లి , ఆగస్టు 27 ( లోకల్ గైడ్ ) : ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం గోవిందరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త లావుడియా రవి అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రామ్‌రెడ్డి శ్రీచరణ్‌రెడ్డి పరామర్శించారు. గురువారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. రవి అకాల మరణం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకు తీరని లోటుగా పేర్కొన్నారు. కుటుంబానికి తమవంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ గింజల నర్సిరెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు మద్దినేని రమేష్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యమయ్య, మార్కెట్ డైరెక్టర్ సింగ్, కొత్తలింగాల సర్పంచ్ ఇట్ట శ్రీను, కొత్తలింగాల గ్రామ కమిటీ నాయకులు, గోవిందురాల ఉపసర్పంచ్ ఆలోతు శివ, సర్పంచ్ దేవా, గోవిందురాల గ్రామ కమిటీ నాయకులు, పండితాపురం సర్పంచ్ అనురాధ, కామేపల్లి నాయకులు రాందాస్, ఏనూటి శ్రీను, తదితరులు పాల్గొని రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సంకు సుగుణమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్



లోకల్ గైడ్ ఆగస్టు 27 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ సంకు వెంకటాద్రి రెడ్డి సతీమణి సంకు సుగుణమ్మ గుండెపోటుతో మృతి చెందాగా . విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ డీసీసీ అధ్యక్షురాలు భుక్య ఉమా మురళి నాయక్ సమాచారం అందించడంతో, ఆమె ఉప్పరపల్లి గ్రామానికి చేరుకున్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఏఎంసీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరు సమ్మయ్య గౌడ్ తదితర ముఖ్య నాయకులు సుగుణమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నమస్కరించి ఘన నివాళులర్పించారు..అనంతరం భర్త రిటైర్డ్ టీచర్ వెంకటాద్రి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ,ూజూ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు దయాకర్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,దన్నసరి మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న,12వ వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, గండి శ్రీనివాస్, వార్డు సభ్యులు తండా సంపత్, జెనిగల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో విస్తృతంగా బస్తీ బాట కార్యక్రమం



హైదరాబాద్, ఆగస్టు 27:( లోకల్ గైడ్ ప్రతినిధి)వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా బస్తీ బాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సంస్థ పరిధిలోని మొత్తం 21 సర్కిళ్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. అధికారులు నేరుగా ప్రజలను కలిసి విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను తెలుసుకున్నారు.విద్యుత్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టిబస్తీ బాటలో భాగంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన పలు పనులు చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు, ఎల్‌టీ, హెచ్‌టీ లైన్లను పరిశీలించడం, చెట్ల కొమ్మలను తొలగించడం, లైన్ క్లియరెన్స్, డీటీఆర్ నిర్వహణ, యార్డుల శుభ్రత వంటి పనులను అధికారులు, సిబ్బంది చేపట్టారు.పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, బస్తీలు, విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని సర్వీస్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.వినియోగదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరణవిద్యుత్ సరఫరా, కొత్త విద్యుత్ కనెక్షన్లు, బిల్లింగ్ సమస్యలు, నిర్వహణ అవసరాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు తదితర అంశాలపై వినియోగదారుల నుంచి అధికారులు ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులతో అధికారులు సమావేశమై విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు వారి సూచనలు, సలహాలను స్వీకరించారు.పలు ప్రాంతాల్లో సాంకేతిక పనులు పూర్తిబస్తీ బాట కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, యార్డుల శుభ్రత, దెబ్బతిన్న విద్యుత్ పరికరాల మార్పిడి, విద్యుత్ లైన్ల మరమ్మతులు, స్పేసర్ల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు వంటి సాంకేతిక పనులను పూర్తి చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో వినియోగదారులకు మెరుగైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు.నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యంవినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎస్పీడీసీఎల్ బస్తీ బాట కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా వినియోగదారుల సంతృప్తిని మరింత పెంచేందుకు సంస్థ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



# భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

---- బండరావిపాకుల ముంపు బాధితులకు 125 మందికి రూ.8.33 కోట్ల పరిహారం చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ,కలెక్టర్.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిది ఆగస్ట్ 27: నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏదుల రిజర్వాయర్ లో భాగంగా బండరావిపాకుల ముంపు గ్రామం నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడం తమ తొలి ప్రాధాన్యత అని తెలిపారు.



బండరావిపాకుల ముంపు బాధితులకు నేడు పరిహారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ వ్యవధిలోనే ప్రభుత్వం స్పందించి పరిహారం విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బండరావిపాకుల, కొంకలపల్లి ముంపు నిర్వాసితుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.67 కోట్ల పరిహారం విడుదల చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు. అందులో భాగంగా నేడు బండరావిపాకుల సంబంధించి 125 మంది లబ్ధిదారులకు రూ.8.33 కోట్ల చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. పరిహారం విడుదల ప్రక్రియలో కృషి చేసిన జిల్లా కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. మొత్తం 175 మందికి పరిహారం ఉండాల్సి ఉండగా, చనిపోయిన వారు, బ్యాంకు ఖాతాల సమస్యల వల్ల కొందరికి ఇప్పుడు చెక్కులు రాలేదని, వారికి త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ముంపు పునరావాస గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. బండర్‌విపాకుల, కొంకలపల్లి, నాగరాల ఆర్అండ్ఆర్ గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఇళ్లు అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామాల సమీపంలో అర ఎకరం భూమిని కేటాయించే అంశంపై అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా సుమారు రూ.2 కోట్ల నిధులు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో ఇప్పటికే బోర్‌వెల్ సౌకర్యం, బీటీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న నీటి ట్యాంకుల నిర్మాణం తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించిన పరిహారం మొత్తాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా ఆర్థికంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



## కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ....

ముంపు బాధితులకు పరిహారం అందజేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే అధికారులు, ఎమ్మెల్యే చొరవతో బండరావిపాకుల గ్రామం ముంపు బాధితులకు ప్రభుత్వం పరిహారం త్వరగా విడుదల చేసిందని తెలిపారు. పరిహారం ద్వారా ప్రజలు తమ జీవనోపాధిని మంచిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం 125 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8.33 కోట్ల విలువైన పరిహారం చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ సత్య శీలా రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, సర్పంచ్ రాజు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ముంపు బాధితులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31నుండి స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం.... 42వేల 450మంది పాఠశాల విద్యార్థులకు....

6వేల 654 మంది జూనియర్ కళాశాల విద్యార్థులకు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాలలో ఆగస్టు 31న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవం కానుంది.ఈ కిచెన్ ద్వారా 42వేల 450మంది పాఠశాల విద్యార్థులు,6వేల 654మంది జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రతిరోజు పోషకాహార అల్పాహారం పంపిణీ జరగనుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంచిర్యాల మెడికల్ గోడౌన్ ప్రాంగణంలో నిర్మించిన అధునాతన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆగస్టు 31న సోమవారం ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ కిచెన్‌కు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్ కె ఎం సి ఎఫ్)అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది.అంతేకాకుండా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించింది.ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా జగిత్యాల,మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాల్లోని17మండలాల పరిధిలో 691ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42వేల 450మంది విద్యార్థులకు,అదేవిధంగా 13జూనియర్ కళాశాలలో చదువుతున్న 6వేల 654మంది విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన,పరిశుభ్రమైన పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించనున్నారు.




## ఆధునిక సదుపాయాలతో అధునాతన కిచెన్...

ప్రభుత్వం కేటాయించిన 8వేల చదరపు అడుగుల షెడ్‌లో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆహార నాణ్యత,పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్,మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేశారు.కిచెన్‌లో అధునాతన ఆటోమేటెడ్ యంత్రాలను ఏర్పాటు చేశారు.వీటి ద్వారాఆటోమేటెడ్ స్టీమర్లతో గంటకు 5వేల 600ఇడ్లీలు,ఆటోమేటిక్ దోశ మెషీన్‌తో గంటకు 2వేల దోసెలు,ఆటోమేటిక్ పూరీ మెషీన్‌తో గంటకు 3వేల 600 పూరీలు,సాంబార్,కూరల తయారీ యూనిట్ల ద్వారా 2గంటల్లో 5వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం,రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం 40నిమిషాల్లో 1వేయి మందికి సరిపడా అన్నంతయారు చేయగల సామర్థ్యం ఉంది.ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్,ఆర్ఓ వాటర్ ప్లాంట్,బాయిలర్ ప్లాంట్,సెంట్రల్ గ్యాస్ బ్యాంక్ ఏర్పాటు చేశారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సూచనలతో మెనూవిద్యార్థులకు సమతుల్యమైన,పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సూచనల మేరకు మెనూను రూపొందించారు.సోమవారం ఇడ్లీ సాంబార్,మంగళవారం పూరీ ఆలూ కుర్మా,బుధవారం దోశ చట్నీ,గురువారం ఉప్మా చట్నీశుక్రవారం మిల్లెట్ ఇడ్లీ సాంబార్,శనివారం బోండా చట్నీ అందించనున్నారు.17మండలాలకు ప్రయోజనం..ఈ కిచెన్ పరిధిలో జగిత్యాల జిల్లా లోని వెల్గటూరు,ఎండపల్లి,మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట ,దండేపల్లి, కాసిపేట,నెన్నెల్,హాజీపూర్,నస్పూర్,భీమారం,పెద్దపల్లి జిల్లాలోని రామగుండం,పెద్దపల్లి,అంతర్గాం మండలాలు ఉన్నాయి.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు,జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజు పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తు అల్పాహారం అందించడం ద్వారా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారం విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావాన్ని చూపనుంది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు హిస్ గ్రేస్ సత్య గౌరచంద్ర దాస స్వామీజీ,రీజినల్ ప్రెసిడెంట్,ది అక్షయ పాత్ర ఫౌండేషన్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ తదితర ప్రతినిధులు పాల్గొననున్నారు.

## మునిగ మొగిలికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్



లోకల్ గైడ్ ఆగస్టు 27 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి గ్రానైట్ చైర్మన్ గంట , మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగ మొగిలి నిన్న సాయంత్రం 5:30 గంటలకు స్వర్గస్తులయ్యారు మునిగ మొగిలి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష సేవలందించారు.ఆయన మృతి విషయం కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్న ఆమె అంతిమక్రియల్లో పాల్గొన్నారు. తాను మరణించిన అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీ జెండాతోనే తనకు అంతిమ వీడ్కోలు పలకాలని మునిగ మొగిలి కోరుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన చివరి కోరికను గౌరవిస్తూ ఉమా మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువాను పార్థివదేహంపై కప్పి ఘన నివాళు లర్పించారు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలుఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.మునిగ మొగిలి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, కృషి ఎప్పటికీ మరువలేనివి. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి, కాట్రపల్లి గ్రామానికి తీరని లోటు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని అన్నారు...అనంతరం మృతుని కుటుంబ సభ్యులు భార్య వెంకటమ్మ, కుమారుడు హరీష్, కుమార్తెలు సలీమా,అలీమాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఆర్టీఏ మెంబర్ రావుల మురళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ వీరేష్ యాదవ్, కట్ల ప్రభాకర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాట్రపల్లి సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లె యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్ వార్డు సభ్యులు జల్లె మహేష్, కే. కృష్ణవేణి, కే. కలమ్మ, పుట్ట ధనమ్మ, సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, బారా శ్రీనివాస్, అడప రవీందర్, సోలాపురం సంజీవరెడ్డి, బేతు సత్యం, లాల్‌సింగ్, బోడ నరేష్, బావుసింగ్, చంద్రయ్య, బొంత సంపత్, శివ, నరేష్ తదితరులు పాల్గొని మునిగ మొగిలి ఘన నివాళులర్పించారు.

## జీడిమెట్లలో నూతన 11 కేవీ పుజ్జులోన ఫీడర్ ప్రారంభం

ఫీడర్ల బైఫర్కేషన్ పూర్తి.. విద్యుత్ సరఫరా మరింత నాణ్యంగా, విశ్వసనీయంగా మారనుంది





కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 (లోకల్ గైడ్ ప్రతినిధి)జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచే దిశగా నూతన 11 కేవీ పుజ్జులోన ఫీడర్‌ను ప్రారంభించారు. జీడిమెట్ల సబ్‌స్టేషన్-1 నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఫీడర్‌ను జీడిమెట్ల డివిజనల్ ఇంజనీర్ (డీఈ) ప్రారంభించారు.ఈ సందర్భంగా 11 కేవీ జేఈటీఎల్, 11 కేవీ ఫేజ్-1 ఫీడర్ల విభజన (బైఫర్కేషన్) పనులను కూడా విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో సంబంధిత ఫీడర్లపై ఉన్న విద్యుత్ లోడ్‌ను సమతుల్యం చేయడంతో పాటు సరఫరా వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించే అవకాశం ఏర్పడింది.కార్యక్రమంలో అదనపు డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ), ఏడీఈ (లైన్స్), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) జీడిమెట్ల, ఏఈ (కన్‌స్ట్రక్షన్)తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.నూతన ఫీడర్ అందుబాటులోకి రావడంతో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా నాణ్యత, విశ్వసనీయత మరింత మెరుగుపడనుంది. ఫీడర్లపై లోడ్ సమతుల్యం కావడంతో విద్యుత్ అంతరాయాలు తగ్గే అవకాశం ఉండటంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందనున్నాయి.విద్యుత్ పంపిణీ వ్యవస్థను దశలవారీగా బలోపేతం చేస్తూ వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## టీసీసీ మీడియా జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ను సన్మానించిన నూతి సత్యనారాయణ గౌడ్..



తల్లాడ ఆగస్టు 27: లోకల్ గైడ్ :తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన నారపోగు ప్రసాద్ ను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సన్మానించారు. గురువారం తల్లాడకు వచ్చిన ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రసాద్ ను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అధ్యక్షులుగా ప్రసాద్ ఎంపిక కావడం అభినందనీయమని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా ఉండాలని సూచించారు. అనంతరం నూతి సత్యనారాయణ గౌడ్ కు ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మీ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాస రావు , ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు, కల్లూరు టౌన్ ఇంచార్జ్ కోసూరు వెంకటేశ్వర్లు (కె.వి), మాజీ జెడ్పిటిసి ఎం. ప్రసాద్,వెంకటరమణారెడ్డి,మండలం ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్,తుమ్మలపల్లి రమేష్ దాసరి శ్రీనివాసరావు ,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి,లక్షెట్టిపేట మండలం చందారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన గ్రామసభలలో ఆయా మండలాల తహసిల్దార్లు,అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచి,అందులో గుర్తించిన అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో చదివి వినిపించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎ ఎస్ డి ఓటర్లకు సంబంధించి నోటీసులను నిబంధనల ప్రకారం జారీ చేసి,తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా,ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులు,సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 58 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్న దానం'



నారాయణపేట, ఆగస్టు వ 27 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్ అండ్ మిల్ కార్యక్రమంలో భాగంగా గురువారం 58వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.నారాయణపేట జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షుడు వై .జనార్దన్ రెడ్డి ఉద్యోగుల మహా ధర్నా సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్వామి వివేకానంద పార్క్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమా జంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తున్నలయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## భావన డి ఐ ఏ రైస్ తో షుగర్ కంట్రోల్.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



జిల్లా ప్రతినిధి,ఆగస్టు27 భావన డిబిఏ రైస్ తో షుగర్ కంట్రోల్ అవుతుంది అంటే ఇక నేను కూడా ఇవే రైస్ తింటానంటున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ ఫారెస్ట్ ఆఫీస్ సమీపంలో భావన డి ఐ ఏ రైస్ 225వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భావన రైస్ చైర్మన్ జమ్మలమూడి సుధీర్ మాట్లాడుతూ ఈ రైస్ లో షుగర్ క్యాంటిటీ తక్కువగా ఉండటం వల్ల డయాబెటిక్ పేషెంట్స్ అందరూ కూడా ఈ రైస్ ని వాడటం వల్ల షుగర్ కంట్రోల్ లో ఉంటుందని ఇది వాడటం వల్ల బాడీలో షుగర్ కొలెస్ట్రాల్ లాంటివి కంట్రోల్ లో ఉండి ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని దీనిని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పరీక్షించిన అనంతరం దీనికి సర్టిపై చేసిన తర్వాతనే మార్కెట్లోకి వచ్చాయని ఇక్కడ పంటలు పండించడం వల్ల రైతులకు కూడా ఎంతో గిట్టుబాటు ధర కలుగుతుందని ఇది అమ్ముడుపోదు అన్న సమస్య లేకుండా త్వరగా అమ్ముడుపోవడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పట్టణం - మండల పరిషత్ కార్యాలయం లో - సత్తుపల్లి మండలం ప్రభుత్వ అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులతో మండల స్థాయి సమీక్ష సమావేశం ...



సత్తుపల్లి : లోకల్ గైడ్: నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ...ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం,స్పెషల్ బఆఆఫీసర్ డిఎస్ఓ, ఎఫ్ ఆర్ వోసత్తుపల్లి ఎంపీడీవో, ఆర్ అండ్ బి ఏ ఈ ఎలక్ట్రికల్‌రాజు, హోసింగ్ ఇరిగేషన్‌రాజు, రా×, మిషన్ భగీరథ మరియు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.... ఎమ్మెల్యే రాగమయి గారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో సర్పంచులు ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి చేయాలని ఇంకా పూర్తిగాని సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ అధికారులు దృష్టికి, ఎమ్మెల్యేగా నా దృష్టికి తప్పకుండా తీసుకురావాలని ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరే విధంగా చూడాలని పలు సూచనలు సలహాలు తెలియజేశారు... గ్రామంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామాల్లో అర్హులు గల లబ్ధిదారులకు అన్ని పథకాలు చేరే విధంగా కృషి చేయాలని , ఇంకా లబ్ధిదారులు ఉన్నట్లయితే వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని తెలియజేసిన ఎమ్మెల్యే గారు... ప్రతి 45 రోజులకు ఒకసారి ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు

## వైరా మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రోడ్లు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

పన్నుల వసూళ్లు 100%శాతం పూర్తి చేయాలి

పురపాలకం లో స్వంత ఆదాయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వైరా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ వైరా, ఆగస్టు - 27: లోకల్ గైడ్:వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, పౌర సేవల మెరుగుదలకు ప్రత్యేక చొరవ చూపాలని, పట్టణంలో ప్రజలకు మౌళిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, వైరా పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.వైరా మున్సిపాలిటీ కి మంజూరు చేసిన అభివృద్ధి పనులు, పురోగతి, డంపింగ్ యాడ్, రోజు వారి తడి, పొడి చెత్త సేకరణ, పన్నుల వసూళ్ల వివరాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆర్థిక సంఘం నిధులు, డిఎంఎఫ్టీ నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టిన పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వైరా పురపాలకంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు, స్టోర్మ్ వాటర్ డ్రైయిన్స్ సంపూర్ణ వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. చిన్న మున్సిపాలిటీలకు ప్రారంభ దశలో కొన్ని సమస్యలు సహజంగానే ఉంటాయని, ముఖ్యంగా డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. మున్సిపాలిటీ స్థిరమైన అభివృద్ధి దిశగా పయనించేందుకు కొంత సమయం పడుతుందని, సొంత ఆదాయం కోసం ఇంటి పన్నులు, బకాయి పన్నులను లక్ష్యం మేరకు 100% శాతం పూర్తి స్థాయిలో వసూలు చేయాలన్నారు. రానున్న సంవత్సరాల్లో ప్రణాళికాబద్ధంగా నిధులు సమకూర్చుకుని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో కనీసం రూ.150 కోట్ల మేర



అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని అన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించే అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా పట్టణ రూపురేఖలు మారడంతో పాటు, ప్రజల్లో మున్సిపాలిటీపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులతో పోలిస్తే మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే పనులు ప్రజలకు త్వరగా కనిపిస్తాయని, పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వైరా పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలకు మంచి అవకాశాలు ఉన్నందున, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య సముదాయాలు తదితర ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వాణిజ్య ఆస్తులను సక్రమంగా నిర్వహిస్తూ, వాటికి తగిన అద్దె రేట్లను నిర్ణయించి, క్రమం తప్పకుండా అద్దెలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీకి సొంత ఆదాయ వనరులు పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ ఆదాయాన్ని తిరిగి పట్టణ అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయం పెరిగితే ప్రజలకు మరిన్ని మౌళిక వసతులు, పౌర సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వడం, మంజూరైన నిధులను సమర్థ వంతంగా వినియోగించడం, చేపట్టిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా వైరా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని డంపింగ్ యార్డ్ స్థలాన్ని, నిరుపయోగంగా ఉన్న మత్స్యశాఖ భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపల్ కమీషనర్ రామచంద్ర రావు, తహసీల్దారు సురేష్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అనుమతుల ప్రక్రియలో సాంకేతిక సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి

తిరస్కరించిన దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు ఉండాలి

రూ. 2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం

టీజీ ఐపాస్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు -27: లోకల్ గైడ్;జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీజీ ఐ-పాస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతుల మంజూరు, పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయాలని, అనుమతుల ప్రక్రియలో అనవసర జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సమావేశం నుంచి 28 కొత్త యూనిట్లు 64 రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 32 అనుమతులను నిర్ణీత సమయంలో మంజూరు చేసినట్లు తెలిపారు.అనుమతుల మంజూరులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా దరఖాస్తు అనుమతిలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను తప్పనిసరిగా లిఖిత పూర్వకంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనుమతి మంజూరుకు అవసరమైన అదనపు సమాచారం, వివరణలు లేదా ప్రశ్నలను దరఖాస్తుదారులకు స్పష్టంగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కూడా తగిన, స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రూ. 2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదండీఐపీసీ సమావేశంలో మొత్తం 22 యూనిట్లకు వివిధ పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద రూ. 2,58,18,743 మంజూరుకు ఆమోదం లభించింది.పెట్టుబడి సబ్సిడీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ.1,83,27,581, ఎస్సీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ. 69,13,112, ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ. 2,72,232 ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు.వడ్డీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,21,509, పవర్ కాస్ట్ క్రింద ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,84,309 ప్రోత్సాహకాలకు ఆమోదం లభించింది.పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అర్హులైన పారిశ్రామికవేత్తలకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల అనుమతుల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రవీణ్ కుమార్, ఎల్‌డీఎం రవి ప్రసాద్, ఆర్టీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, ఇండస్ట్రీస్ ఏడి నకుల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## అత్యవసర మందులు అందుబాటులో ఉంచండి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

- దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఆగస్టు 27 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాంజ)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం తనిఖీ చేసి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వివిధ వైద్య సేవలు, రోగుల సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీహెచ్సీకి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, చికిత్సా సదుపాయాలు, రోగుల పట్ల అందుతున్న సేవలు తదితర అంశాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల నాణ్యత, అందుబాటు విషయంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్సీలోని ల్యాబొరేటరీని పరిశీలించి, అవసరమైన రక్త పరీక్షలు, ఇతర ముఖ్యమైన నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన సేవలు, పరికరాలు మరియు సౌకర్యాల లభ్యతను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా పాముకాటు బాధితులకు తక్షణ చికిత్స అందించేందుకు అవసరమైన యాంటీ స్నేక్ వెనం (ఏఎస్వీ) మందుల లభ్యతను కూడా తనిఖీ చేశారు. అత్యవసర కేసుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏఎస్వీ మందులు తగినంత పరిమాణంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా, రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, చికిత్సా సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు..

## జ్వర బాధితులకు వైద్య పరీక్షలు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ సబ్‌సెంటర్ల పరిధిలో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. గ్రామాల్లో జ్వరాల పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కుర్నాపల్లి సబ్‌సెంటర్ పరిధిలోని బోధనెల్లి గ్రామంలో ఎం ఎల్ హెచ్ పీజె. సంధ్య, హెల్త్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 46 మంది ఓపీకి హాజరుకాగా, ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. పెదమిడిసీలేరు సబ్‌సెంటర్ పరిధిలోని కిష్టరంపాడు గ్రామంలో ఎం ఎల్ హెచ్ పీ ఐ. దీప్తి మౌనిక, హెల్త్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 34 మంది ఓపీకి హాజరుకాగా, ఇద్దరికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. తేగడ సబ్‌సెంటర్ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాలను డాక్టర్ సాయి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. జ్వర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ హెల్త్ క్యాంపుల్లో వైద్య సిబ్బంది, హెల్త్ స్టాఫ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రావణ సుమంగళి పూజ కార్యక్రమంలో 51 మంది

## బ్రాహ్మణ మత్తయిదువులకు పసుపు - కుంకుమ ,

## చీర - జాకెట్ ముక్కలు , గాజులు , పండ్లు - పూలు , స్వీట్ లు పంపిణీ



ఖమ్మం,ఆగస్టు,27: లోకల్ గైడ్:ఖమ్మం గాంధీ చౌక్ వరప్రదాత శ్రీ షిరిడి సాయి మందిర్ లో శ్రావణ మాసం గురువారం రోజున శ్రావణ సుమంగళి పూజ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో 51 మంది బ్రాహ్మణ మత్తయిదువులకు పసుపు , కుంకుమ , చీర , జాకెట్ ముక్క , గాజులు , పండ్లు , పూలు , స్వీట్ ఇతర వస్తువులు అందజేశారు . ఈ కార్యక్రమం మందిర చైర్మన్ శ్రీ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది . అర్వపల్లి నిరంజన్ , పి వి ప్రసాద్ , కే జగన్ మోహన్ రావు , గన్నవరపు నాగేశ్వరరావు , శీలం హనుమంతరావు , కాకరపర్తి సూర్యనారాయణ , బోనగిరి ఉమేష్ , సీమకుర్తి వెంకటేశ్వరరావు , మందిర అర్చకులు ఇంద్రగంటి కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు , రామడుగు నరసింహాచార్యులు , వరప్రదాత విష్ణు సభ్యులు , సాయిభజన మండలి సభ్యులు , వివిధ దేవాలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు . అలాగే శుక్రవారం నాడు శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజ సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని అన్నారు .

## జడ్చర్ల నియోజకవర్గంలో

## నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

- అదనపు కలెక్టర్ హరిప్రియ

- వివిధ రాజకీయ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఆగస్టు 27 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)?మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అర్హులైన పౌరులు నూతన ఓటర్ నమోదుతో పాటు సవరణల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ (రెవెన్యూ, ఈఆర్ఓ హరిప్రియ తెలిపారు. గురువారం జడ్చర్లలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపులు, సవరణలకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ల ద్వారా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో మార్పుచేర్పులు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగస్వాములై అర్హులందరూ నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు.?ఈ సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్/ఏఈఆర్ఓ నర్సింగ రావు, అదనపు తహసీల్దార్, జడ్చర్ల పురపాలక కమిషనర్, జడ్చర్ల డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) మరియు 75-జడ్చర్ల నియోజకవర్గ ఎలక్షన్ డీటీతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి రాఖీ కట్టిన బొర్రా ఉమాదేవి



ఖమ్మం ఆగస్టు27: లోకల్ గైడ్: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఖమ్మంలో మాజీ జెడ్పీటీసీ, వైరా మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా ఉమాదేవి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర భావానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి పొంగులేటిని కలిసి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని ఉమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రక్షాబంధన్ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బొర్రా ఉమాదేవి మాట్లాడుతూ రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి రాఖీ కట్టడం ప్రత్యేకమైన అనుభూతిని కలిగించిందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, దొడ్డ నగేష్, బొడ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలువురు నాయకులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యక్తిగత పీఏల పేరుతో వసూళ్ల ఆరోపణలు..

## సమగ్ర విచారణ జరపాలి

### ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా రాజు దొర



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :ప్రజాప్రతినిధుల పేర్లను ఉపయోగించుకుని కొందరు వ్యక్తులు ఇసుక రీచ్‌లు, ఉద్యోగాలు, కాంట్రాక్టులు తదితర అంశాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు వ్యక్తిగత పీఏలు, పర్సనల్ పీఏలుగా చెప్పుకుంటూ కొందరు వ్యక్తులు ప్రజలను సంప్రదిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇసుక రీచ్‌లు, ఉద్యోగాలు, కాంట్రాక్టులు తదితర అంశాల పేరుతో లక్షల రూపాయల నుంచి కోట్ల రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉంటే వాటిపై అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంతో తమకు సంబంధాలు ఉన్నాయని చెప్పుకుంటూ ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారా అనే అంశంపై పోలీస్ శాఖ, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాజు దొర విజ్ఞప్తి చేశారు. డబ్బుల లావాదేవీలు, మధ్యవర్తుల పాత్ర, సంబంధిత వ్యక్తుల వివరాలు తదితర అంశాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా ఎస్పీ ఈ ఆరోపణలపై ప్రత్యేకంగా స్పందించి, బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే కూడా ఈ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని రాజు దొర కోరారు. తన పేరు లేదా పదవిని ఉపయోగించి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుంటే వారితో తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టం చేయడంతో పాటు, బాధితులు నేరుగా పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధుల పేర్లను ఉపయోగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారెవరైనా రాజకీయాలకు అతీతంగా చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేలా చూడాలని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తరపున డిమాండ్ చేశారు.

## సోదరభావానికి ప్రతీక రాఖీ పౌర్ణమి.

### - కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ జయంతి

- స్వామి వివేకానంద స్కూల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థుల సందడి.




లోకల్ గైడ్/పతాండూర్:సోదరభావానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జయంతి అన్నారు. గురువారం పెద్దేముల్‌లోని స్వామి వివేకానంద స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఏబీవీపీ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే. కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ జయంతి రాఖీ పౌర్ణమి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, రాకేష్ అరవింద్ మణికంఠ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మాంటిస్సోరి

## స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

సోదర--సోదరీమణుల ప్రేమానురాగాలకు ప్రతీకగా వేడుకలు..

విద్యార్థుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహం



లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 27: సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాఖీ పండుగ విశిష్టత, భారతీయ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పండుగల ద్వారా చిన్నారుల్లో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం, ఆత్మీయత వంటి విలువలను పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థులు రంగురంగుల రాఖీలతో వేడుకల్లో పాల్గొనడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. సంప్రదాయ పండుగలను పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సామాజిక విలువలను పెంపొందిస్తున్నామని ప్రిన్సిపాల్ మినీ జోజో తెలిపారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో రక్షాబంధన్ వేడుకలను జరుపుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అంకితభావానికి ప్రతిరూపం జోజప్ప

- విద్యారంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- ఉపాధ్యాయులందరూ జోజప్పను ఆదర్శంగా తీకోవాలి.
- మండల విద్యాధికారి నర్సింగ్ రావు
- తట్టేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ జీహెచ్ఎం జోజప్పకు ఘన వీడ్కోలు.




లోకల్ గైడ్/ తాండూర్:విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా భావిస్తూ.. విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి జోజప్ప అని మండల విద్యాధికారి నర్సింగ్ రావు కొనియాడారు. గురువారం ఆయన వాలెంటరీ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్థానిక నాయకులు,అభిమానులు తదితరులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘకాలం విద్యారంగంలో ఆయన అందించిన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థుల అభ్యున్నతికి చేసిన విశేష కృషి, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశారని సహచర ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆయన తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని అన్నారు. అంతే కాకుండా సహచర ఉపాధ్యాయులతో సమన్వయంతో పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నర్సింగరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. జోజప్ప తన సుదీర్ఘ సేవా కాలంలో విధుల పట్ల నిబద్ధతతో పనిచేసి సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన జోజప్ప మాట్లాడుతూ.. తన ఉద్యోగ జీవితంలో విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారి భవిష్యత్తు కోసం పనిచేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు,స్థానిక నాయకులకు,గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది జోజప్పను శాలువాతో ఘనంగా సత్కరించి ఉదారతను చాటారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంధనేల్లి పాఠశాల జిహెచ్ఎం శివకుమార్, పెద్దేముల్ జిహెచ్ఎంసునీత, పిఆర్టియు మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోబ్ర్యా నాయక్, ఉపాధ్యాయులు అనిల్, సంతోష్,పాండురంగం,విజయ్ కుమార,శంకర్,వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ నోటీసుల విషయమై ఆందోళన చెందవద్దు

## నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్

## నిర్దేశించిన సమయానికి హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 27 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో హియరింగ్ నోటీసులు జారీ చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్, అర్బన్ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈ.ఆర్.ఓ) దిలీప్ కుమార్ తెలిపారు. ఈ నోటీసుల విషయమై ఓటర్లు అనవసర ఆందోళనకు గురి కాకూడదని ఆయన సూచించారు. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని వారికి, అదేవిధంగా పేరు, వయస్సు వంటి అంశాలలో వ్యత్యాసం ఉన్న వారికి హియరింగ్ కోసం నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బీ.ఎల్.ఓ లు ఇంటింటికి తిరుగుతూ హియరింగ్ అవసరం అయిన వారికి నోటీసులు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నోటీసులు వచ్చిన వారు అందులో సూచించిన మేరకు నిర్ణీత సమయానికి, నిర్దేశిత వేదిక వద్దకు హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలని కమిషనర్ కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని సూచించారు. అలాగే, హియరింగ్ నోటీసుల పరిష్కారం ప్రక్రియ కూడా అక్టోబరు 15వరకు కొనసాగుతుందని వివరించారు. హియరింగ్ నోటీసుల విషయమై ఓటర్లు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నోటీసులో సూచించబడిన సమయానికి హాజరై తగు ఆధారాలను నిర్ధారించే ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో కొనసాగించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ:



మధిర , ఆగస్టు 27: లోకల్ గైడ్:ఆత్కూరు గ్రామంలో రేషన్ బియ్యం తీసుకున్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు పంచాయతీ ఆవరణలో ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖమ్మంపాడు స్వాతి ఉప సర్పంచ్ మీనుగు. శంకర్,గ్రామ పాలనధికారి బాబు ఖాన్ గ్రామ కార్యదర్శి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ యూత్ సెక్రటరీ మీనుగు.చైతన్య , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లెపోగు. సత్యానందం ఖమ్మంపాటి.జగన్ ,బి ఎల్ ఓ విమల, బెజ్జం కిరణ్ , గ్రామ ప్రజలు,సిబ్బంది పాల్గొన్నారు

# ప్రమాదంలో మాదారం పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి

## కట్ట రోడ్ల దుస్థితిపై సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆగ్రహం.. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని టి. ఝాన్సీ డిమాండ్



లోకల్ గైడ్ , కారేపల్లి , ఆగష్టు 27 : సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ, గుంపెల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మాదారం పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. చెరువు కట్టపై ఉన్న రహదారులు సైతం గుంతలమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దెబ్బతిన్న అలుగు బ్రిడ్జి, కట్ట రోడ్లను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కమిటీ బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా పార్టీ



డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ మాట్లాడుతూ.. బ్రిడ్జి ప్రమాదకర స్థితికి చేరుకున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వర్షాకాలంలో బ్రిడ్జి మరింత దెబ్బతింటే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దెబ్బతిన్న అలుగు బ్రిడ్జికి తక్షణమే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే చెరువు కట్ట రహదారిపై డాంబర్ లేదా సీసీ రోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మాదారం, గుంపెల్లగూడెం గ్రామపంచాయతీల సర్పంచులు, సింగరేణి నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఝాన్సీ కోరారు. సమస్యపై కాలయాపన చేస్తే వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణ పనులు చేపట్టకపోతే స్థానిక ప్రజలను సమీకరించి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూగుల్ తేజ నాయక్, సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్, మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, కోయిల శ్రీనివాస్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో తీజ్ ఉత్సవాలకు శ్రీకారం



ఆదిలాబాద్ ఉట్నూర్, ఆగస్టు 27 ( లోకల్ గైడ్): ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో లంబాడా గిరిజనులు శ్రావణమాసంలో ఘనంగా నిర్వహించే తీజ్ ఉత్సవాలకు తండాలలోని లంబాడీ గిరిజన బాలికలు శ్రీకారం చుట్టారు. గురువారం లంబాడా గిరిజనుల సంస్కృతి సాంప్రదాయంగా పంట చేనులకు వెళ్లి భూమి పూజ చేసి మట్టిని తాండ నాయక్ ఇంటికి మట్టిని తీసుకువచ్చారు. తీసుకొచ్చిన మట్టిని వెదురు గుళ్ళలో నింపి గోధుమ విత్తనాలను చల్లారు.తీజ్ ఉత్సవాల సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి వరకు ప్రత్యేక పూజలు చేసి ఉదయం సాయంత్రం గోధుమ విత్తనాలు మొలకెత్తే విధంగా నీరు పోస్తూ ఆటపాటలు సాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మండలాలతోపాటు జిల్లాలోని వివిధ మండలాల్లోని లంబాడా తండాలో తీజ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఇంద్రవెల్లి మండలంలోని హార్కాపూర్ తాండా గ్రామ నాయక్ చవాన్ ఉమాజీ, కారో వారి దూదురాం జాదవ్, గ్రామ సర్పంచ్ రాథోడ్ రోహిదాస్ ఆధ్వర్యంలో తండాలోని బాలికలు మట్టిని తీసుకువచ్చి నాయక్ ఇంటి వద్ద వెదురు గుళ్ళలో మట్టిని నింపి గోధుమ విత్తనాలు చల్లారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ ఉట్నూర్ ఆగస్టులి27: ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం లక్కారం గ్రామంలో నిర్వహించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గుడిసెలు లేని గ్రామాలను చూడాలనేది ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని తెలిపారు. ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు.ప్రతి అర్హుడికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత నాదే అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు స్పష్టం చేశారు.లక్కారం గ్రామంలో ఇప్పటికే చాలా వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ లక్కారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తెలిపారు.

# గుంజాలలో వాటర్ షెడ్ ప్రాజెక్టు పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 27భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా రైతులకు రెండో పంట సాగు అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం నార్నూర్ మండలం గుంజాల గ్రామంలో నిర్వహించిన వాటర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై గ్రామసభ, అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కార్యక్రమానికి ముందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని న్యూట్రిగార్డెన్ నిర్వహణను పరిశీలించి అభినందించిన కలెక్టర్, అనంతరం వన మహోత్సవంలో భాగంగా స్వయంగా మొక్కనాటి నీరు పోశారు. ఈ మొక్కకు గ్రామస్తులు కలెక్టర్ పేరుతో నామకరణం చేశారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ముసాయిదా ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలను బిఎల్‌ఓ లక్ష్మీ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గుంజాల గ్రామం నుండి ప్రారంభమైన ఈ వాటర్ షెడ్ ప్రాజెక్ట్ భవిష్యత్తులో మండలంలోని మిగతా 11 గ్రామాలకు దశలవారీగా విస్తరించబడుతుందని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా రైతులు రెండు పంటలు వేసుకోవడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని, కేరళ తరహాలో నాబార్డ్ సహకారంతో జియో ట్యాగింగ్ (+ూ, +×ూ) పద్ధతుల్లో పారదర్శకతతో ఈ పనులు చేపట్టడం జరుగుతోందని స్పష్టం చేశారు. అలాగే రైతుల విద్యుత్ సౌకర్యం కొరకు 1 కిలోమీటర్ పరిధిలో 20 పోల్స్ వరకు ఎలాంటి అదనపు డెవలప్‌మెంట్ చార్జీలు లేకుండా కేవలం రూ.9,150/- చెల్లిస్తే విద్యుత్ శాఖ ద్వారా ఉచితంగా పోల్స్, లైన్లు వేయబడతాయని తెలిపారు. చివరి ఇళ్లకు సైతం తక్కువ ఖర్చుతో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయించుకోవచ్చని వెల్లడించారు. హస్తాపూర్ - నార్నూర్ రహదారి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న రోడ్లకు త్వరలో నిధులు మంజూరు చేయడం, గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో సిఆర్‌టి ఉపాధ్యాయుల కొరతను తీర్చడం, పాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడం, వృద్ధులు, దివ్యాంగుల పింఛన్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం అబ్దుల్ రౌఫ్, ధాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నీలేష్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ఎంపీడీవో పుల్లరావు, ఏంఆర్ఓ రాజలింగు, ఏంఈఓ మనోహర్, డిఎల్పిఓ ప్రభాకర్, సర్పంచ్ జ్ఞానేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, పంచాయతీ కార్యదర్శి రాధిక, బిఎల్ఓ లక్ష్మీ, గ్రామస్తులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తోషంలో గ్రంథాలయం ప్రారంభం.. యువత సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలి: ఐటిడిఏ పీఓ మంద మకరందు

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 27:పుస్తక పఠనం దినచర్యగా మార్చుకొని, యువత గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఐటిడిఏ పిఓ మంద మకరందుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో అతిథులతో కలిసి పాల్గొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కలెక్టర్, పిఓ, చైర్మన్ అందజేశారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా గారి 102వ జన్మదిన మహోత్సవ పోస్టర్‌ను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో యువకులు చదువుకోవడానికి, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు సన్నద్ధం కావడానికి వీలుగా లైబ్రరీని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లైబ్రరీల నిర్వహణ కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, పంచాయతీ కార్యదర్శులు, లైబ్రరియన్లు రోజూ వచ్చే పాఠకుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో విద్యార్థులకు, యువతకు, మహిళలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం కావడానికి ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈసారి నాణ్యమైన యూనిఫామ్‌లతో పాటు ఉచితంగా బూట్లు, పుస్తకాలు, బ్యాగులు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రోడ్ల నిర్మాణం, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత గృహాల మంజూరు తదితర సమస్యలను త్వరలోనే పరిశీలించి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఐటిడిఏ పిఓ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డెత్ కేసులు, షిఫ్టెడ్, డబుల్ ఎంట్రీలు ఏమైనా ఉంటే వాటిని ఏఎస్‌డీ జాబితాలో చేర్చాలని, ఒకవేళ పొరపాటున ఏఎస్‌డీ జాబితాలో వస్తే ఫారం-6 ద్వారా సరిచేయాలని చెప్పారు. ఫారం-6, డిక్లరేషన్ ఫారాలను అందుబాటులో ఉంచాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ దరఖాస్తులను, వివరణను స్వీకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీవో, బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్వైజర్లు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి ఓటర్ల జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, గ్రామస్తులు, అధికారుల సహకారంతో నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువత, విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతూ ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. గ్రంథాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కలెక్టర్, పీఓ, చైర్మన్ లకు గ్రామ సర్పంచ్ పద్మ రాఖీ కట్టారు.ఈ కార్యక్రమంలో డీపీవో రమేష్, డీఎల్పీవో ఫణిందర్, తహసీల్దార్ కవితా రెడ్డి, ఎంపీడీవో ఇంతియాజ్, ఎంఈవో గోపాల్ సింగ్, సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ షేహనాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి జోగు రామన్న.




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 27ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, ఎతీం జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట్ స్రవయిఖ్ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కు ఆయన మద్దతు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు సంఘీభావం తెలిపి నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేశారు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న ఉద్యమాల తీరును తెలుసుకున్నారు. ఈ మేరకు మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ.......ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: మాజీ మంత్రి జోగు రామన్నప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న గారు పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. నల్ల బ్యాడ్జి ధరించి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న గారు మాట్లాడుతూ.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఉద్యోగులు ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల్లో రెండవ జూతీఃఎ నివేదికను అమలు చేసి, పెండింగ్ లో ఉన్న ఝ లను విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేసి ఇబ్బందులను దూరం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను అమలు చేసే ఉద్యోగులను ఇబ్బందికి గురిచేయడం సరికాదన్న ఆయన.. వారికి ఎతీం తరపున ఎల్లవేళలా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. పట్టణ అధ్యక్షులు అజయ్, పండ్ల శ్రీనివాస్, కుమ్రా రాజు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ శాంతి కొరకే 50రోజుల ఉపవాస ప్రార్థనలు పాస్టర్ ప్రవీణ్....






బెల్లంపల్లి (లోకల్ గైడ్)ప్రపంచ శాంతి కొరకే 50రోజుల ఉపవాస ప్రార్థనలు ప్రతి సంవత్సరం బెల్లంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కల్వరి మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ఆర్ ప్రవీణ్ పేర్కొన్నారు.మంచిర్యాల బెల్లంపల్లి పట్టణంలోని సోమగూడెం కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ఏర్పాటు చేసిన 50రోజుల ఉపవాస ప్రార్థనలను గురువారం శాంతి కబోధాలు పావురాలను ఎగురవేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతు కుల మతాలకు అతీతంగా ఈ చర్చిలో ప్రారంభించబడ్డ ఉపవాస ప్రార్థనలు ప్రపంచ శాంతి కొరకు,ప్రపంచ సుభిక్షం కొరకు దోహదపడతాయన్నారు.ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండేందుకు ప్రతి ఒక క్రైస్తవులు ప్రార్థనలు చేయాలని ఆయన సూచించారు.ఈ ఉపాస దిన ప్రారంభోత్సవం కార్యక్రమానికి దేశ,రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 10వేల మంది క్రైస్తవులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ షారోన్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ ప్రకటించి.. ఆరు డీఏలు విడుదల చేయాలి

## సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి:




## టీజీటీటీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోత్ రామారావు

లోకల్ గైడ్ , కారేపల్లి , ఆగష్టు 27 : ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో టీజీటీటీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోత్ రామారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాలను (డీఏలు) విడుదల చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రతకు ఇబ్బందికరంగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, హామీలను అమలు చేయాలని రామారావు కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా బన్సీలాల్, రాష్ట్ర నాయకులు అజ్మీరా బాబురావు, భీమ్‌సింగ్, అజ్మీరా వీరునాయక్, భూక్యా రాంకోటి, ఇస్లావత్ రవినాయక్, ఈశ్వర్ నాయక్, జాటోత్ వీరన్న, గణేష్, శ్రీను, వీరభద్రం, టంకు, హతిరామ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే టీజీటీటీఎఫ్ బృందం జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించింది.

# సనత్‌నగర్‌లో విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ నూతన శాఖ ప్రారంభం

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్ చేతుల మీదగా ప్రారంభం

## -డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో అత్యాధునిక దంత వైద్య సేవలకు కొత్త చిరునామా



కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 (. లోకల్ గైడ్ ప్రతినిధి)దంత వైద్య రంగంలో నాణ్యమైన సేవలను అందిస్తూ 2009 నుంచి ప్రజలకు విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో నూతన శాఖను ప్రారంభించారు. ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలోని ఫెయిర్‌మౌంట్ ఫార్చ్యూన్ వన్ మాల్‌లోని యూనిట్ నంబర్ 20, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ కొత్త కేంద్రం అందుబాటులోకి వచ్చింది.నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు జరిగిన గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు ముటా జైసింహ, సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ విజయలక్ష్మి తదితరులు హాజరై నూతన శాఖకు శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల ఆధ్వర్యంలో విస్తృత సేవలుప్రజలకు ఆధునిక దంత వైద్యాన్ని మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ సేవలను విస్తరిస్తున్నారు. చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో అందిస్తున్న సేవలకు కొనసాగింపుగా సనత్‌నగర్‌లో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ హైదరాబాద్ ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి.దంత ఇంప్లాంట్లు, డెంటల్ క్రౌన్స్‌తో పాటు వివిధ ఆధునిక దంత చికిత్సలను నాణ్యతకుప్రాధాన్యతనిస్తూ అందించేందుకు ఈ కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. ప్రతి రోగికి అవసరమైన చికిత్సనుసమగ్రంగాపరిశీలించి, వారి దంత ఆరోగ్యానికి అనుగుణంగా వైద్య సలహాలు అందించడం కేంద్రం ప్రత్యేకతగా నిలుస్తోంది.దంత సౌందర్యంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యందంతాలు కేవలం చిరునవ్వుకు మాత్రమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి ఎంతో కీలకమని డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల పేర్కొంటున్నారు. దెబ్బతిన్న, బలహీనమైన దంతాలకు సరైన సమయంలో చికిత్స అందించడంద్వారావాటిపనితీరునుపునరుద్ధరించుకోవచ్చని తెలిపారు.డెంటల్ క్రౌన్స్ దంతాల రూపాన్ని మెరుగుపరచడంతో పాటు దెబ్బతిన్న దంతాలకు రక్షణ, బలం, మద్దతునుఅందించడంలోఉపయోగపడతాయని ఆమెవివరించారు. ఆధునికసాంకేతికతనువినియోగిస్తూ దంత సౌందర్యం, దంత ఆరోగ్యం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడం విజయ్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ లక్ష్యమని తెలిపారు.ప్రజల ఆదరణే తమ బలం2009 నుంచి ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా లభించిన విశ్వాసమే కొత్త శాఖ ఏర్పాటుకు ప్రధాన ప్రేరణగా నిలిచిందని డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల తెలిపారు. సనత్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన దంతవైద్యసేవలుఅందుబాటులోకి తీసుకురావడమే తమ ఉద్దేశమన్నారు.నూతన శాఖ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులు, వైద్య రంగ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ప్రజలకు డాక్టర్ విజయలక్ష్మి మాచర్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరి చిరునవ్వు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండేలా సేవలందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.సనత్‌నగర్‌లో కొత్త చిరునామావిజయ్ డెంటల్ -- ఇంప్లాంట్ సెంటర్2009 నుంచి నాణ్యమైన దంత వైద్య సేవలకు విశ్వసనీయ చిరునామాసనత్‌నగర్ శాఖ: ఫెయిర్‌మౌంట్ ఫార్చ్యూన్ వన్ మాల్, యూనిట్ నం. 20, గ్రౌండ్ ఫ్లోర్, ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలో.డాక్టర్ విజయలక్ష్మి మాచర్లఫోన్: 9553999616.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకమర్రి రంగారెడ్డి

# జనరల్ న్యూస్



## విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న సి ఎం
## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట ఆగస్టు 27:రాష్ట్రంలో విద్య వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విత్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు.అందుకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.ఈరోజు ముఖ్యమంత్రి పేషీతోపాటు సీఎంవో హైదరాబాద్ కు మెయిల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక వినతి పత్రాన్ని పంపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా సాంకేతిక విద్యాశాఖలో ఐటిఐలతో పాటు పాలిటెక్నిక్ శాలలు పెద్ద ఎత్తున సాంకేతిక విద్యను అందించి ఆ డిప్లమా హోల్డర్లు డైరెక్ట్ గా బీటెక్ చేసుకొనుటకు అవకాశం ఉన్న పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను శక్తి స్కిల్ యూనివర్సిటీ లో విలీనం విలీనం చేస్తూ ఇటీవల జీవోను విడుదల చేయడం దారుణమని అన్నారు.దీని వల్ల పాలిటెక్నిక్ కళాశాలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు రోడ్డు నెక్కి గగ్గోలు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా విద్యాశాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టు ఉండి పోతున్నారని అన్నారు.అలాంటి వ్యక్తి రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీ రింగ్ కళాశాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ చేయడంలో కూడా పూర్తిగా విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పాలిటెక్నిక్ కళాశాల వ్యవస్థను ""శక్తి స్కిల్ యూనివర్సిటీ పరిధి""లోకి బదిలీ చేస్తూ ఇటీవల విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డం వేస్తున్న ఆ జీవన రద్దు చేయకపోతే విద్యార్థి లోకమంతా తిరగ బడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నాయకుడు రామచంద్ర రావు ఈ విషయాల పైన కళాశాల ఫీజులు పై లడాయి చేస్తూ రెండు రోజుల నిరాహార దీక్ష చేసినప్పటికీ ముఖ్యమంత్రి స్పందించక పోవడం విడ్డూరమని అన్నారు. ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకుంటుం దని ఇటు ఫీజుల కోసం ఆరాటపడుతున్న ఇంజ నీరింగ్ విద్యార్థుల విష యంలో జీవో ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తున్న జీవోను రద్దు కోసం భారతీయ జనతా పార్టీ ముందు ముందు పెద్ద ఉద్యమం చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.

## "నారాయణ పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు"




ఖమ్మం : లోకల్ గైడ్:నారాయణ పాఠశాలలో రాఖీ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఎంతో ఘనంగా మరియు ఆనందోత్సాహాలతో నిర్వహించారు . భారతీయ సంస్కృతి , సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది . ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదర , సోదరీ బంధం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పారు . రాఖీ పండుగ ప్రేమ , ఆప్యాయత , రక్షణ మరియు పరస్పర గౌరవానికి ప్రతీక అని ఉపాధ్యాయులు వివరించారు . విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు , పాటలు , ప్రసంగాలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు .పాఠశాల ప్రిన్సిపాల్ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ రాఖీ పండుగ కుటుంబ విలువలు , అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప భారతీయ పండుగ అని తెలిపారు . విద్యార్థులు ఇటువంటి పండుగల ద్వారా మన సంప్రదాయాలను తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాఖీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు .

## గంజాయి తరలిస్తున్న నిందితుడి అరెస్ట్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు దేవాపూర్ ఎస్ఐ ఎ గంగారాం తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి నివాసి షేక్ జమీర్ దేవాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల ముందు అనుమానాస్పదంగా నల్లరంగు కవర్‌తో ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద ఉన్న కవర్ తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.అతని వద్ద నుండి150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.తనకు తెలిసిన గంజాయి వినియోగదారులైన ఎండి యోనిస్,చంటి,బన్ని,తాజ్ బాబా,విష్ణు,కిరణ్,సమీర్,అజయ్ అనే బెల్లంపల్లి నివాసులకు గంజాయి విక్రయించి డబ్బులు సంపాదించేవాడినని విచారణలో వెల్లడించినట్లు తెలిపారు.నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.అదేవిధంగా మిగిలిన నిందితులపై కేసు నమోదు చేసి వారిని కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ముఖ్యంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం,విక్రయాలు,అక్రమ రవాణాకు పాల్పడవద్దని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు,కుటుంబాలు,సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం,విక్రయాలు,అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## బోనకల్ ఎమ్మార్పీఎస్
## మండల అధ్యక్షుడిగా మాగి ముఖేష్ ఏకగ్రీవ ఎన్నిక.....



బోనకల్ ప్రతినిధి; లోకల్ గైడ్:?బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా చోప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ముఖేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువతలో ఉన్న విశేష ఆదరణ, చురుకైన పాత్రే ఆయన ఎన్నికకు ప్రధాన కారణమైంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్పి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు.?ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి మాజీ అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు.

### బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం...

1)?మండల అధ్యక్షుడు: మాగి ముఖేష్ మాదిగ2)?అధికార ప్రతినిధి: మంద వినోద్ మాదిగ3)?ప్రధాన కార్యదర్శులు: మర్రికంటి గంగాధర్ మాదిగ, 4)మధు మాదిగ5)?ఉపాధ్యక్షులు: చిలక రవికుమార్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ6)?కోశాధికారి: మర్రి కిరణ్ కుమార్ మాదిగ8)?కార్యదర్శులు: డేవిడ్ రాజ్ మాదిగ, యంగల నాగరాజ్ మాదిగ, తోటపల్లి సతీష్ మాదిగ ?మందకృష్ణ మాదిగకు ముఖేష్ కృతజ్ఞతలు ?తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, సహకరించిన జిల్లా నాయకులకు నూతన అధ్యక్షుడు మాగి ముఖేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మాదిగ సామాజికవర్గ హక్కుల పోరాటానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, మర్రి కరణం మాదిగ, ప్రభాకర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కాశిరెడ్డి గూడలో ప్రత్యేక గ్రామసభ
## సర్పంచ్ రామలింగం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ

### పాల్గొన్న మండల డిప్యూటీ తాసిల్దార్ రాకేష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ ముసాయిదా జాబితా పై కాశిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి అతిథిగా ఫరూక్నగర్ మండల డిప్యూటీ తాసిల్దార్ రాకేష్ విచ్చేసి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఏ ఓటర్లకైతే నోటీసులు రావడం జరిగిందో వారందరికీ బూత్ లెవెల్ ఆఫీసర్స్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంది. వాటిని అందరూ తీసుకొని దానికి తగిన సమాచారం ఇచ్చి సరైన పత్రాలు జతపరిచి తిరిగి బి ఎల్ ఓ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఎవరైనా సర్ ఫార్మ్స్ ఇవ్వని వారు గాని ఇంకా ఓటు లేని వారు ఎవరైనా ఉంటే ఫామ్ సిక్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలింగం గౌడ్, జిపిఓ సరిత, కార్యదర్శి రాధిక, బిఎల్ఓ చంద్రయ్య, న్యాయవాది మరియు సామాజిక కార్యకర్త ద్యాగ శంకర్, ఉప సర్పంచ్ శ్రీశైలం, వాటి సభ్యులు అనురాధ కృష్ణ, సావిత్రి యాదయ్య, అర్చన శ్రీనివాస్, యాదమ్మ జంగయ్య, సునీత మల్లేష్, మల్లేష్ గౌడ్ వివో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనుబంధం.. ఇది జన్మజన్మల సంబంధం!
## నేడు రక్షాబంధన్.. ఆమనగల్లులో రాఖీ పండుగ సందడి



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 27:అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో గురువారం సందడి నెలకొంది. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, ఆప్యాయతలను చాటిచెప్పే పవిత్రమైన రాఖీ పండుగ కోసం ప్రజలు ఉత్సాహంగా సిద్ధమయ్యారు. రాఖీ పండుగ వచ్చిందంటే చాలు పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంటుంది.రక్షాబంధన్ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాల్లో ప్రత్యేకంగా రాఖీల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు. చిన్నారుల నుంచి మహిళలు, యువతులు, వృద్ధుల వరకు తమ సోదరులకు కట్టేందుకు అందమైన రాఖీలను ఎంపిక చేసుకుంటూ కనిపించారు. వివిధ రంగులు, డిజైన్లతో ఆకట్టుకునే రాఖీలు అందుబాటులో ఉండటంతో దుకాణాల వద్ద కొనుగోలుదారుల సందడి కనిపించింది.




### స్వీట్ షాపుల వద్ద ప్రత్యేక సందడి

రాఖీ కట్టిన అనంతరం సోదరుడికి మిఠాయి తినిపించడం ఆనవాయితీ కావడంతో పట్టణంలోని స్వీట్ షాపులు, మిఠాయి దుకాణాల వద్ద కూడా రద్దీ నెలకొంది. తమ సోదరులకు ఇష్టమైన మిఠాయిలను కొనుగోలు చేసేందుకు మహిళలు, యువతులు బారులు తీరారు. రాఖీతో పాటు స్వీట్లు, పండ్లు కొనుగోలు చేస్తూ పండుగను ఆనందంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.బస్టాండ్‌లో ఆడపడుచుల సందడిసోదరుడి ఇంటికి వెళ్లి రాఖీ కట్టేందుకు ఆడపడుచులు పెద్ద సంఖ్యలో. ప్రయాణాలు చేపట్టడంతో ఆమనగల్లు బస్టాండ్‌లో ప్రత్యేక సందడి కనిపించింది. పట్నాల నుంచి పల్లెలకు, పల్లెల నుంచి పట్టణాలకు సోదరులు, సోదరీమణులు ప్రయాణాలు సాగించారు. బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండటంతో బస్టాండ్ ప్రాంతంలో రద్దీ నెలకొంది. కొందరు కుటుంబ సభ్యులతో కలిసి కార్లు, ఇతర వాహనాల్లో తమ సోదరుల ఇళ్లకు బయలుదేరారు.రాఖీ కట్టడంలో దాగిన ఆత్మీయతసోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని క్షేమాన్ని కోరుకోవడం.. సోదరుడు తన చెల్లెలికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం రక్షాబంధన్ పండుగలోని ప్రధాన సందేశం. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడంతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరుస్తుంది.వివాహం తర్వాత దూర ప్రాంతాల్లో నివసిస్తున్న ఆడపడుచులు సైతం రాఖీ పండుగ సందర్భంగా పుట్టింటికి లేదా సోదరుడి ఇంటికి చేరుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. ఎంత దూరంలో ఉన్నా అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచే పండుగగా రక్షాబంధన్ నిలుస్తోంది.రాఖీ కేవలం చేతికి కట్టే దారం మాత్రమే కాదు.. ప్రేమకు ప్రతీక, నమ్మకానికి గుర్తు, ఆప్యాయతకు చిరునామా. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అన్నాచెల్లెళ్ల బంధం ఎప్పటికీ చెరిగిపోదనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుంది.అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ.. ఆమనగల్లు పట్టణ, మండల ప్రజలందరికీ, ఆడపడుచులందరికీ రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు.

## అంధత్వ నివారణే లక్ష్యంగా..
## లయన్స్ విజన్ సేవలకు మరింత ఊతం

### ఆగస్టు 30న లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల ప్రతినిధుల ప్రత్యేక సమావేశం

### సేవా కార్యక్రమాలపై సమీక్ష.. భవిష్యత్ కార్యాచరణపై చర్చ



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 27:సమాజంలో అంధత్వాన్ని నివారించడంతో పాటు దృష్టిలోపాలతో బాధపడుతున్న వారికి మెరుగైన నేత్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 పరిధిలోని కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి తెలిపారు.2026--27 సంవత్సరానికి విజన్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు, కార్యదర్శులకు ప్రత్యేక సందేశం పంపించారు. నేత్ర వైద్య సేవలందిస్తున్న అన్ని సంస్థలతో సమన్వయంతో పనిచేస్తూ, సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడమే తన ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు.ఆగస్టు 30న ప్రత్యేక సమావేశంఈ నేపథ్యంలో ఆగస్టు 30న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్ భవర్‌లాల్ జైన్ ఆడిటోరియంలో లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. సమావేశం అనంతరం మధ్యాహ్న భోజన ఏర్పాట్లు ఉంటాయని వెల్లడించారు.మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని అన్ని కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల బాధ్యులు తమ సంస్థల సేవా కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. ప్రతి ఆసుపత్రి, విజన్ సెంటర్ తమ కార్యకలాపాలు, సేవా ఫలితాలను వివరించేందుకు ఐదు నిమిషాల సమయం కేటాయించనున్నట్లు తెలిపారు.సమష్టి కార్యాచరణకు వేదికఈ సమావేశం ద్వారా వివిధ ప్రాంతాల్లో లయన్స్ సంస్థలు అందిస్తున్న నేత్ర వైద్య సేవలను పరస్పరం తెలుసుకోవడంతో పాటు, విజయవంతమైన సేవా విధానాలను ఇతర ప్రాంతాల్లో అమలు చేయడం, ఎదురవుతున్న సమస్యలను చర్చించడం, భవిష్యత్ కార్యక్రమాలపై సమష్టి కార్యాచరణ రూపొందించడం సాధ్యమవుతుందని చెన్నకిషన్ రెడ్డి పేర్కొన్నారు.అంధత్వ నివారణ, నేత్ర సంరక్షణ లయన్స్ సంస్థకు అత్యంత ప్రాధాన్యమైన సేవా రంగాల్లో ఒకటని, అవసరమైన ప్రతి ఒక్కరికీ నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందేలా సేవా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎంగలి బాలకృష్ణ, కోశాధికారి లయన్ గంప శ్రీను, డిస్ట్రిక్ట్ చైర్మన్లు, పీఆర్వో పాషా తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి అన్ని లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల బాధ్యులు తప్పనిసరిగా హాజరై తమ నివేదికలను సమర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెన్నకిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బంజారాల సంస్కృతీ వైభవానికి,
## ఆత్మగౌరవ ప్రతీక 'తీజ్' ఉత్సవాలు: మాజీ ఎమ్మెల్యే
## జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్



కడ్తాల్ ఆగస్టు 27 (లోకల్ గైడ్)రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమరల తండాలో అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించిన తీజ్ ముగింపు వేడుకలకు నేతలు ముఖ్య అతిథులుగా హాజరై, గిరిజన హృదయాలను గెలుచుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ విచ్చేసి ఉత్సవాల శోభను ద్విగుణీకృతం చేశారు. తండాకు చేరుకున్న నేతలకు స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ వార్డు సభ్యుడు శీను నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సాంప్రదాయ పద్ధతిలో , మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజన ఆరాధ్య దేవతలైన సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మేరమ్మ దేవతల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ప్రార్థించారు. తండా యువతులు లంబాడీ సాంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించి, నెత్తిన తీజ్ బుట్టలను మోస్తూ నృత్యాలు చేస్తుండగా.. నేతలు వారితో కలిసి అడుగులు వేస్తూ గిరిజన సోదరుల్లో నూతనోత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపారు.విశ్వమానవ కళ్యాణాన్ని కాంక్షించే పండుగ తీజ్: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గంభీరంగా ప్రసంగిస్తూ, గిరిజన తండాల ఆచార వ్యవహారాలు ఎంతో పవిత్రమైనవని, ప్రకృతిని దైవంగా భావించే వారి జీవన విధానం విశ్వమానవాళికే ఆదర్శ ప్రాయమన్నారు. సకాలంలో రుతుపవనాలు కురిసి, ధాన్యపు రాశులతో దేశం సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం జరగాలని గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు కఠినోపవాస దీక్షలతో ఈ పండుగను నిర్వహించడం ఒక అద్భుత ఘట్టమన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండా ప్రగతికి, గిరిజనుల ఆత్మగౌరవ రక్షణకు, వారి హక్కుల సాధనకు తాము ఎల్లప్పుడూ అగ్రభాగన నిలిచి పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయం: మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ అనంతరం మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ, ఆధునిక యుగంలోనూ గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను సజీవంగా కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందిస్తున్న తండా ప్రజలను అభినందించారు. గిరిజనుల ఆత్మీయతకు, అచంచలమైన కట్టుబాట్లకు ఈ పండుగ అద్దం పడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక ముఖచిత్రంలో తీజ్ ఉత్సవాలకు అత్యున్నత స్థానం ఉందన్నారు. తండాల సమగ్ర ఆప్టిమైజేషన్, మౌలిక వసతుల కల్పన కోసం తాము నిరంతరం శ్రమిస్తామని, ప్రజల సుఖసంతోషాల్లో ఎల్లప్పుడు భాగస్వామ్యులవుతామని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం తీజ్ మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్‌లను తండా పెద్దలు, గిరిజన మేధావులు బంజారా సాంప్రదాయ పద్ధతిలో శాలువాలు కప్పి, గౌరవపూర్వకంగా సన్మానించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ అపూర్వ ఘట్టంలోస్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాల అగ్రనాయకులు, యువతులు మరియు కడ్తాల్ మండల ప్రజలు భారీ సంఖ్యలో తండ పెద్దలు యువతి యువకులు నాయకులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో భూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,సర్వే ల్యాండ్ రికార్డ్ ఎడి శ్రీనివాస్ లతో కలిసి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా లైసెన్స్‌డ్ సర్వేయర్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,జిల్లాలోని ప్రభుత్వ,అటవీ భూములు,గ్రామాల హద్దులు తదితర ప్రాంతాలను సమగ్రంగా సర్వే చేయాలని తెలిపారు.ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా సర్వే పనులను పూర్తి చేయాలని,ఒక బృందం రోజుకు 30ఎకరాల వరకు సర్వే చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.సర్వే,కొ రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీతో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టాలని,రైతులకు నోటీసులు సకాలంలో అందజేయాలని,రీ సర్వే ప్రక్రియపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.నోటీసుల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు,రైతులకు అందించాలని,గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,రీ సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు.రీ సర్వేకు సంబంధించి ఫారాలు అందుబాటులో ఉన్నాయని,నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు.జిల్లాలో రీ సర్వేకు పైలట్ గ్రామంగా తాండూర్ మండలంలోని రాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసామని,గ్రామంలో సుమారు 581ఎకరాల భూమి ఉందని తెలిపారు.ప్రతి మండలం నుండి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,ఆ గ్రామంలో రీ సర్వే ప్రక్రియపై అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు.రీ సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.జిపిఓ లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి,రీ సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి,నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.భూ భారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రకార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని,జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.రీ సర్వే,ఎస్ఐఆర్,రెవెన్యూ రికార్డుల నవీకరణ ప్రక్రియలు సమన్వయంతో కొనసాగిస్తు నిర్ణీత లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ మీటర్ల అమరికపై
## అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం

ఖమ్మం, ఆగస్టు 27: లోకల్ గైడ్:గౌరవనీయులైన సిఎండిఆదేశాల మేరకు విద్యుత్ మీటర్లను సురక్షితంగా, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా అమర్చడం, కాలిపోయిన మీటర్ల ఘటనలను నివారించడం లేదా తగ్గించడం, అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించడం కోసం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్/ఎమ్మార్పీడ కన్స్ట్రక్షన్ శ్రీ కిరణ్ చక్రవర్తి పాల్గొని, మీటర్ల అమరికలో పాటించాల్సిన భద్రతా జాగ్రత్తలు, మీటర్ బర్నింగ్‌కు దారితీసే కారణాలు, వాటి నివారణ చర్యలు మరియు క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన విధానాలపై సిబ్బందికి సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు.అదేవిధంగా, స్మార్ట్ మీటర్లు మరియు సోలార్ మీటర్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అమర్చడం, వాటి పనితీరును పర్యవేక్షించడం మరియు సంభావ్య సమస్యలను ముందుగానే గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని సెక్షన్ ఏ లు (మండల అధికారులు), లైన్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఫోర్‌మెన్లు పాల్గొన్నారు. విద్యుత్ భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, మీటర్ల అమరికలో సాంకేతిక నియమాలు, నాణ్యతా ప్రమాణాలు మరియు భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన అవగాహన, నైపుణ్యాలు మరియు సాంకేతిక మార్గదర్శకత్వం లభించడంతో, మీటర్ సంబంధిత సమస్యలు మరియు ఫిర్యాదులను తగ్గించి, వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సేవలను అందించేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# రాఖీ పౌర్ణమి ప్రేమానుబంధానికి ప్రతీకఅన్నాచెల్లెళ్ల అనుబంధం

### చిరకాలం వర్ధిల్లాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 27:రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన బంధాన్ని గుర్తు చేసే ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని అన్నారు.కుటుంబ వ్యవస్థలో సోదరసోదరీమణుల బంధానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఒకరికి ఒకరు అండగా నిలుస్తూ ప్రేమాభిమానాలతో జీవించడమే రాఖీ పండుగ సందేశమని తెలిపారు. ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, సోదరభావాన్ని నింపాలని ఆకాంక్షించారు.మహిళల గౌరవం, భద్రత, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, స్వావలంబనతో, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి అక్కాచెల్లెలి ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలని, ప్రతి అన్నదమ్ముల కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ప్రేమానురాగాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు.

# జిల్లా కారాగారం నల్గొండలో జిల్లా స్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీ సమావేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.జిల్లా కారాగారం నల్గొండలో జిల్లా స్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కారాగారంలో ఖైదీల భద్రత, జైలు సెక్యూరిటీకి సంబంధించి చేపడుతున్న చర్యలపై కారాగార పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం జైలులో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, లైవ్ కరెంట్ వైర్లు, భద్రతకు సంబంధించిన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ స్వయంగా తనిఖీ చేసి వాటి పనితీరును పరిశీలించారు. ఖైదీల కదలికలపై నిఘా, జైలు పరిసరాల భద్రత, ఇతర భద్రతా చర్యలను సమీక్షించారు. జైలు భద్రతకు సంబంధించి పటిష్టమైన చర్యలు చేపడుతూ, భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న తీరుపై జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జైలర్లు బాలకృష్ణ, తో పాటు జైలు సిబ్బంది చింత వెంకటేశ్వర్లు, మాచర్ల సురేష్, సైదులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలు పరీక్షించిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ



లోకల్ గైడ్ తెలంగాణ:సిరిసిల్ల పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఆసుపత్రి నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆశీజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భము గా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారు తప్పని సరిగా జిల్లా వైద్య శాఖ కార్యలయం నుండి అనుమతి తీసుకోవాలని, అలాగే నిర్వాహకులు వారు అందిస్తున్న



సేవలకు తీసుకుంటున్నరుసుముల వివరాలను, స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే వదముగా ప్రదర్శించాలన్నారు, హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా, బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని, హెచ్చరించడం జరిగింది.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పిసిపిఎన్డిటి చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని ఒకవేళ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సెక్షన్ ఇంచార్జ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి రాజన్న సిరిసిల్ల

# సిరిసిల్ల కలెక్టరేట్ ముందు తెలంగాణ ఉద్యోగుల జేపీసీ మహాధర్నా

### - 2వ పి ఆర్ సి ని ల అమలు చేయాలి, ఆరు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



లోకల్ గైడ్ తెలంగాణ సిరిసిల్ల : 2వ పీ ఆర్ సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల కలెక్టరేట్ ముందు ఉద్యోగులు భారీ నిరసన చేపట్టారు. గురువారం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిజిఈ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట భారీగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళన చేపట్టారు. ఇ హెచ్ సి ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రూ.2 వేల కోట్ల పెండింగ్ బిల్లులను ప్రతి నెలా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

# మంగీలాల్ మృతి బాధాకరం

### మాజీ సింగరేణి తహసీల్దార్ మంగీలాల్ మృతికి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ సంతాపం



లోకల్ గైడ్ , కారేపల్లి , ఆగష్టు 27 : సింగరేణి మండలంలో తహసీల్దార్‌గా సేవలందించి, ప్రస్తుతం హనుమకొండ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న మాలోత్ మంగీలాల్ మృతి చెందడం పట్ల మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగీలాల్ మృతి విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు బద్రునాయక్ తెలిపారు. సింగరేణి మండలంలో తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని, ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మంగీలాల్ మృతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర ఉద్యోగులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగీలాల్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ తెలిపారు.

# ఏజెన్సీ ఖాళీల పోస్టులు భర్తీ చేయాలి



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ (లోకల్ గైడ్): ఆదిలాబాద్ జిల్లా ఐటీడీఏ పరిధిలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి జాదవ్ సుమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్‌లో ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాదవ్ సుమేష్ మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంతాలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడంతో స్థానిక గిరిజన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయంపై అధికారులు, మంత్రులు వెంటనే స్పందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 5 వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేకంగా మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల హక్కులను పరిరక్షించేందుకు జీవో నంబర్ 3ను పునరుద్ధరించి అమలు చేయాలని కోరారు. అలాగే నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిపై సమగ్ర విచారణ జరిపి ధ్రువపత్రాలను పునఃపరిశీలించాలని అన్నారు. అక్రమంగా ఉద్యోగాలు పొందినట్లు తేలితే చర్యలు తీసుకుని, నష్టపోయిన అర్హులైన గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు ఈనెల 29న ఉట్నూర్‌లో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిరుద్యోగ సంఘ నాయకులు అనిరుధ్, శ్రీకాంత్, పవన్, నరేష్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ లో సోదరులకు..

### హెల్మెట్ బహుమతిగా ఇవ్వాలి

### - విద్యార్థినిలకు సూచించిన పోలీసులు

### - రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ శ్రీనివాస్




లోకల్ గైడ్ తెలంగాణ సిరిసిల్ల : రాఖీకి సోదరులకు హెల్మెట్ బహుమతిగా ఇవ్వాలని విద్యార్థులకు సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సిరిసిల్ల నేతాజీ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించగా విద్యార్థులకు ఒకరికొకరు విద్యార్థినులు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

# ప్రకృతి పరిరక్షణలో..హై రేంజ్ ప్రపంచ రికార్డును సాధించిన చిన్నారి ప్రకృతి బ్లెస్సిని శాలువాతో అభినందించిన ప్రభుత్వ విప్






లోకల్ గైడ్ తెలంగాణ సిరిసిల్ల:ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తూ “ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్” సాధించిన చిన్నారి ప్రకృతి బ్లెస్సిని వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ బుధవారం తన క్యాంపు ఆవరణంలో శాలువాతో సత్కరించి అభినందించారు.చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అపారమైన అవగాహన పెంచుకుని, సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ప్రకృతి బ్లెస్సి చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని , బ్లెస్సి మూడవ సంవత్సరం నుండి ప్రకృతి సంరక్షణ కోసం విత్తనాలను సేకరించి విత్తన బంతులను చేసి అడవుల్లోకి వెళ్లి విత్తనాలను చల్లడం అతి చిన్న వయసులో ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతికే ప్రాణం పోస్తున్న చిన్నారి ప్రకృతి బ్లెస్సి సిరిసిల్ల జిల్లా ప్రకృతి ఆణిముత్యం అని కొనియాడారు, తాను అడవుల్లో నాటుతున్న విత్తు ,భావితరాలకు భవిష్యత్తు అని ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ చిన్నారి బ్లెస్సిని కొనియాడారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారి ప్రకృతి బ్లెస్సిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ప్రకృతిపై ఈ చిన్నారి చూపుతున్న ప్రేమ, చేస్తున్న కృషి సమాజంలో ప్రశంసనీయమని, మున్ముందు ఇలాంటి మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందాలని , ప్రకృతి సంరక్షణతో పాటు చదువులోను ముందుండాలని , నీవు చేస్తున్న కృషికి చదువుతో భవిష్యత్తులో మంచి ఫలితం దక్కుతుందని, వారు ఆకాంక్షించారు ప్రస్తుతం ఈ చిన్నారి సిరిసిల్ల జిల్లా బద్దెనపల్లి గురుకులంలో ఏడవ తరగతి చదువుతూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది.

# భూ భారతి రీ-సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, ఆగస్టు 27(లోకల్ గైడ్): భూ భారతి చట్టం అమలులో భాగంగా చేపట్టిన రీ-సర్వే ప్రక్రియను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియలో సర్వే అధికారులు, తహశీల్దార్లు సమన్వయంతో పనిచేస్తూ గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల డిస్పోజల్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సాధాబైనామా దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా ధ్రువీకరించాలని సూచించారు.22(ఏ)కు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై మండలాల వారీగా రిజాయిండర్ పంపించాలని తహశీల్దార్లను ఆదేశించారు. వార్తా కథనాలను నిరంతరం పర్యవేక్షించి నివేదికలు పంపించాలని ఆర్డీవోలకు సూచించారు. 22(ఏ)లోని నాన్-అగ్రికల్చర్ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆర్డీవోలు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే నివేదికలను కలెక్టరేట్‌కు పంపించాలని స్పష్టం చేశారు.దేవాదుల ప్రాజెక్టు తాపస్‌పల్లి రిజర్వాయర్‌కు సంబంధించి కొమురవెల్లి, కొండపాక, కుకునూరుపల్లి, చేర్యాల, మద్దూరు, దుల్మిట్ట తదితర మండలాల్లో కాలువల భూసేకరణ ప్రక్రియపై సమీక్షించారు. ఆయా మండలాల్లో గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, పూర్తి స్థాయిలో ఎస్టిమేట్‌లు రూపొందించి అవార్డులు పాస్ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు.గౌరవెల్లి రిజర్వాయర్‌కు సంబంధించి అక్కన్నపేట, కోహెడ మండలాల్లో కాలువల భూసేకరణకు నిధులు విడుదలైనందున రైతులను పిలిపించి నష్టపరిహారం అందించాలని సూచించారు. మిగిలిన భూసేకరణకు కూడా సర్వే పూర్తి చేసి అవార్డులు పాస్ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఏడీ సర్వే ల్యాండ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.విద్యాలయంలోని వంటశాల,భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత,పరిశుభ్రత,వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన,వసతులు,మధ్యాహ్న భోజన నాణ్యత,త్రాగునీరు,పారిశుద్ధ్యం,ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని,విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# పీఆర్సీ అమలు చేసి, డీఏ బకాయిలు చెల్లించాలి: పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల డిమాండ్



సిద్దిపేట ఆగస్ట్ 27(లోకల్ గైడ్): ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. జేఏసీ పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనలో సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు పీఆర్సీలను అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 317 జీవోను రద్దు చేసి, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు.పంచాయతీరాజ్ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌లుగా 18 నుంచి 20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు అర్హత, సీనియారిటీ ఉన్నప్పటికీ పదోన్నతులు కల్పించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు ఉద్యోగులు ఇంటర్, డిగ్రీ వంటి విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ ప్రమోషన్లకు నోచుకోవడం లేదని తెలిపారు.అర్హత, సీనియారిటీ ఆధారంగా వెంటనే పదోన్నతులు కల్పించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు.ఈ మహాధర్నాలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంటపాక సోమేశ్, ఉపాధ్యక్షులు ఎం.డి. పాషా, సిద్దిపేట జిల్లా నాయకులు దేవులపల్లి రామ్ గోపాల్, సోహిల్ పాషా, రాధాకిషన్, నారాయణ, మనోహర్ రెడ్డి, భాస్కర్, సాజిత్, అస్వద్దీన్, శ్రీకాంత్, నందన్, హరీష్, భూపతి, స్వామి బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు గజ్వేల్‌లో భారీ షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన వర్గల్ వార్డు మెంబర్లు



గజ్వేల్, ఆగస్ట్ 27( లోకల్ గైడ్): గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వర్గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వర్గల్ వార్డు మెంబర్లు గొల్ల యాదయ్య, కుమార్ యాదవ్, శ్రీనివాస్, వెంకటేశ్, స్వామి, మల్లేశ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెంది ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, కనీసం రోడ్లపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కుంటుపడిన తెలంగాణను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించే సత్తా, దార్శనికత కేసీఆర్ నాయకత్వానికే ఉందని వారు అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, గజ్వేల్ గడ్డపై గులాబీ జెండా సగర్వంగా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ సైనికులుగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతామని తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\